ప్రథమాంకము.

యువిదలగూడి తొలిసారి, [illegible] దధిసీ దాచనుండి నీవె [illegible]
వివరముజెప్పువట్లు [illegible] వచ్చుట [illegible] కయబ్రిమో.

నీవనుభవశాలివి. నేనిప్పుడు శిష్యులకు ముద్రానాటకాలక్షణ
ముసుగురించి చెప్పుచున్నాను. నీప్రశ్నకు విశదగినదని నాయుద్దేశము.

రాము—మిత్రుడా! [illegible] లకు [illegible] ముసు జేసెదపు శిష్యులకు
వేగ [illegible] ముసు [illegible] యు పివేయుముతరువాత దానిసంగతిని
[illegible] కు చెప్పదను.

శిల్ప—[illegible]! [illegible] ముసు [illegible].

రాము—[illegible] ఆపస్సుమస్సు [illegible] వాఖ్యా
[illegible].

ల. [illegible] వా [illegible] వింగోష్ఠశయనా [illegible] చిష్ను [illegible]
[illegible] దా వ్యాజముపాగతస్యసుచిర [illegible] పత్యుర్ము [illegible] ।
[illegible] బ్య [illegible] తిపుల కామా [illegible] ।
[illegible] సహాసా [illegible].

శిల్ప—[illegible]! [illegible] స్త్రీ! [illegible] వా! [illegible] మో!
[illegible] యు [illegible] ము [illegible] నస్సుదో [illegible] విప్పు
[illegible].

రాము—[illegible] ఆ [illegible] ముసు [illegible] సవచేయవలయు ను. [illegible]
[illegible] వ్వుము.

శిల్ప—[illegible]! [illegible] ము [illegible] నా [illegible] యో [illegible] వా!

రాము—[illegible] ము ముద్రానా [illegible]

శిల్ప—ముద్రానాటక [illegible] దుంచుము.

రాము—[illegible]. [illegible] ముసు [illegible] వినితెనున్నధా.

శిల్ప—అనగ [illegible] మేమి.

—ఉదయించిన శృంగారరసము కలదియు సిగ్గుచే దెలుపుడు చేయు మన్మథావస్థకలదియు.

బిల్వ—సరే లక్షణము స్థాపకమున్నది కనుక లక్ష్యమున శ్లోకమును జెప్పుచున్నాను వినుము. ఒకముగ్ధానాయిక భర్తచే ననుభవింపబడి మగని ప్రక్కలో బరుండియు దనను భర్త లాలనసేయునపుడు అయ్యో సిగ్గువిడచి భర్తనొకసారి ముద్దుకొనలేకపోతిని కదాయను చింతతో నిద్రబట్టక తపించుచు. వాసగృహం శూన్యం విలోక్య=యింట నెవ్వరులేరుకదాయని మెల్లగ కన్నులు విప్పిచూచి. కించిచ్ఛనైః=బహు నెమ్మదిగ. శయనాదుత్థాయ=ప్రక్కలోనుండి లేచి. నిద్రావ్యాజముపాగతస్య పత్యుః ముఖం సుచిరం నిర్వర్ణ్య=అపుడు తనప్రక్కలో బరున్న భార్య మెల్లగ లేచుటకు హేతువేమియని మగడు కపట నిద్రగ బోవుచుండ వానిముఖమును మిక్కిలి పరీక్ష చేసి నిద్రించెనని తలంచి. విస్రబ్ధం పరిచుంబ్య=తన కోర్కె నెరవేరునట్లు ముద్దుబెట్టుకొని. జాతపులకాం గండస్థలీం ఆలోక్య=తాను ముద్దుపెట్టుకొనుటచే పులకాంకురములచే నొప్పిన మగని చెక్కిళ్ళుజూచి. లజ్జానమ్రముఖీ=ఈ యోగ్యనాగుట్టు బయలుపడినదేయని సిగ్గుచే తలవంచుకొనిన. బాలా=ఆముగ్ధ. ప్రియేణ సహాసా చుంబితా=ఓసీ ప్రియురాల నన్ను నిద్ర ముద్దుబెట్టుకొంటివి సీయప్పతీర్పవలదాయనినట్లు మగని చేత దిరిగి ముద్దుపెట్టుకొనబడినదట. తెలిసినదా.

రాము—చిత్తము. తెలిసినది మహాత్మా.

బిల్వ—కాని యీశ్లోకమున నుత్థాయ, కించిచ్ఛనైర్నిద్రావ్యాజ, పత్యుర్ముఖం, నిర్వర్ణ్యేను [illegible]ముల మృదుత్వములగుటచే రఘ యుదోషములనియు నొక్క[illegible]గ గవిత్వము లేదని జగన్నాథ

ప్రథమాంకము.

పండితుడు దీని నాక్షేపణ జేసినాడు కాని తాను చెప్పిన
కము నింత రసపోషణగ జెప్పలేదు. కామశాస్త్రీ యీముగ్ధా
నాయికాలక్షణము నీయనుభవమునకు సరిగనున్నదా.

కామ—మిత్రమా! నీశిష్యులు పాఠమును చాలించిన పిమ్మటగదా
మనయూహచర్య సేయవలయును.

బిల్వ—సరే అట్లే చేయవచ్చును. శిష్యులార తరువాత పాఠమును
భోజనానంతరమున జెప్పెదను పొండు.

శిష్యు—చిత్తము (నిష్క్రమించెదరు.)

కామ—చెలికాడా! నీవు నన్నడిగిన ప్రశ్నమున కిప్పుడు ప్రత్యుత్త
రమును జెప్పెద నాకర్ణింపుము.

శా. శృంగారాలయ కావ్యసంతతుల గోర్కెల్ మీరవర్ణించిమై
పొంగన్ గోర్కెల [illegible] దాట నదికే [illegible]! యెట్టి యానందరా
జ్యాంగ శ్రీ సమకూర్చునో యనుచు వేశ్యారత్నమున్ జేరితన్
సాంగాతంబున విద్యకున్ రతికిన్ [illegible] లోకేంచితిన్.

అనుభవశాలిని గనుక అనుభవమే హెచ్చని ధృవంబుగ జె
ప్ప సాహసించుచున్నాను.

బిల్వ—అయ్యో! నీవిట్లు కాని మాటలెట్లు చెప్పెదవు. ఇది యన్యాయమే.
[illegible]!

ఉ. నలుగురు బంధువుల్ విని యనవ్వెదరంచు భయంబులేక ని
కులసతి కింతటి [illegible] కొలకు [illegible] లెబారగ జేయుచుంచు లో
దలపక తల్లిదండ్రులను దద్దయు దుఃఖము పాలుజేసి వే
శ్యలగని గూడు నిప్పు వెల [illegible] తంబులు మెచ్చుకుందువే.

కామ—సఖుడా! నీవావిషయమున నిందింపరాదు. యేమందువా!

సీ. స్వారాజ్యమేలెడు సురకులేంద్రుడు రంభాది
కువలయాక్షుల గవయగూడలేదె

బిల్వమంగళ అను చింతామణి నాటకము.

సంయమీంద్రుడు విశ్వామిత్రు నంతటి
వాడు మేనక పాణి బట్టలేదె
వరపూరవ చక్రవర్తి యూర్వశిగూడి
తిరుగడే మోహావార్ధిని మునుగుచు
భగవంతుడని పేరుపరగిన కృష్ణుండు
గోపికాజారుడై కొరలలేదె
గీ. ఇట్టి మహాత్ములే గుట్టుపట్టలేక
తమకమున సంచరింప నా తలనెబడెనె
కాముకపు వృత్తినగు పాతకంబు సఖుడ
అనుభవించినదే స్వర్గమగునుజుమ్ము.

బిల్వ—కామశాస్త్రి! పరనారీ పరత్వము పాతకంబని చెప్పు గ్రంథములన్నియు నిరర్థకములేనా.

కామ—తప్పుతప్పు. నేనట్లనను వేశ్యలు పరనారులలో జేరరు. వారి సాంగత్యము దూష్యముకాదు.

బిల్వ—ఓయీ! నీవట్లనెదవేల.

సీ. వెలయాలివదనంబు విటులెల్ల నమలిన
తమలమూసెడు పీకు తానుకాదె
వారకాంతల మోవి జారులుకళ్లు
దాగిన పాయకాదె పీ త్రుపమదిని
రోనెలంతుకల యు రోజముల్ విటులుగిల్లిన
సంతసారకాయలే యగుగద
గణికాయురస్థలి కాముకాగ్రణులెల్ల
విహరించురచ్చసా విశిమెకాదె
గీ. గమిడివాటియసంటు లా గరిత తోడలు
అట్టితుచ్ఛపు జీవను లెన యట్టి

ప్రథమాంకము.

వేశ్యాకాంతలకై తమ విభవమెల్ల
ధారవోయుచు జీవింప ధర్మమగునె.

కామ—నీవుచెప్పినటులవర్తించిన వేశ్యల నంటరాని మాటసత్యమే
అయినను మహాయోగ్య రాజపుత్రికలరు. అట్టివారిని స్వీకరించుట
దోషముకాదు. ఇంతకును గణికలకీనింద యెటులకువచ్చిన
దాదువే?

చం. కవులుధనాంగనా ముఖవికాసముగాంచి స్మరార్తిగాచు నా
యువిదలపజ్జజేరి సమయోచిత శ్లోకములన్ బఠించి మీ
కివికమనుముఖ్యమనుచు రమింపజూడగ వారలొప్పమిన్
దవిలినకిన్కవారల తథానిధినింద యొనర్చిరెంతయున్.

అంతియేకాని వేశ్యాంగనలకాదు. ఇదియంతయు జేసినైనకవికదా
యని వారకాంతల నీవిధంబుగ నాచింపదలచి తమతమయిచ్చవచ్చి
నట్లు కవిత్వమును జేసి గ్రంథముల బూరించినారు. సాధారణముగ లోక
ములో న్యాయవాదివృత్తిజేయువారు యెంతైనవ్యాజ్యములు వచ్చునా
యనియు, వర్తకమును జేయువారు బేరమేదైన దగులునాయనియు, గూ
టసాక్ష్యములిచ్చువారు ఏదైనపక్షము కనునాయనియు, దస్తావతులను
సృష్టించువారు సృష్టికార్యమేదైన లభించునాయనియు, రోగాపన్ను
నెదురుచూచునట్టు, వేశ్యలు తమకెవ్వడైన విటుడులభించునాయని యె
దురుచూచుట స్వభావము. ఏదియెట్లున్నను పశుపుగూడుతిని జీవించుట
పాతకములోనిదేయని నేనుచెప్పగలను. అట్టివారుకాక కేవలముఏకపురు
షునితోగూడి రెండవవానిని గిలకన్నెత్తియైనచూడక యొక్క-వధనమునకాశించి
సమానభంగిమునుజేసికొనక ధర్మమార్గమున సంచరించిన వేశ్యలు
నిన్ద్యలుగ భావించెదవా?

హ్వ—మిత్రుడా! నీవనినట్లు నిజముగ నావిధముగ సంచరించినవా
రేజాతికాంతలైనను పతివ్రతలన దగినవారేకాని

బిల్వమంగళ అను చింతామణి నాటకము.

ఉ. కులగిరులెల్ల గ్రక్కదలి కుంగినవారిధులింకిపోయినన్
జ్వాలనుచల్లనైన రవి పశ్చిమమం దుదయించిన నీధరా
వలయముకంపమొందినను వారవిలాసిని కేడనిక్కమా
వలపులుధర్మవర్తనము ప్రాభవమా ను సుహృద్వ్రతంసమా.

కామ—అదిగో నీవు తిరిగి ప్రాచీన పాఠమునే చదువ మొదలుపెట్టినావు. నేనింతకుమున్నే అనేకమును గుణించి చెప్పియుంటిని. అదివృత్తిధర్మము. ఆప్రకారము కాక ధర్మప్రవర్తనముతో నున్నవారు పతివ్రతలని సన్మానింతురా?

బిల్వ—ఆ అట్లే సన్మానింపబడుచున్నదాని నొక్క పేరు చెప్పుమా.

కామ—ఇదిగో చెప్పెదవినుము. నేనుచేపట్టన శ్రీహరియను వేశ్య తొలుత మనయూరిలోని రామభద్రదీక్షితుని భక్తిగా నరించి కాలక్షేపము సేయుచుండినది. తరువాత నతడు కాలవిపర్యయముచేత లోకాంతరగతుండయ్యెను. భగవత్ప్రేరణమున నాటనుండియు నేనుదానిని చేపట్టితిని. అది మొదలు పరపురుషు నెన్న డెఱుంగదు. నావలనధనముగూడ నేకోరక కేవలపతిగా జూచుకొనియుండుటచేత నేనే సంవత్సరమునకేబదివరహాలుమాత్రమొసంగి దాని ఋణమును దీర్చుకొనుచుంటిని. దానియందభిమానముచే నేనిట్లు పలుకుటలేదు. నమ్ముము. నామాటలంతియే కాక యీమధ్య నితరవ్యవహారములచేత నాయాస్తి క్షీణమైపోవుటచేత నాకు జీవనోపాధికి లోటురాకుండ నా శ్రీహరియే ప్రతినెలకును కొంత ద్రవ్యము నాభార్యచేతకు బంపుచుండునది. అట్టి యోగ్యురాలు పతివ్రతయనదగునా కాదా! నీవే చెప్పుము.

బిల్వ—ఏమీ! నిన్నిప్పుడది యే పోషించుచున్నదా! ఆహా యెంతవింత

కామ—వింతగనుకనే ఆ శ్రీహరిమహాపతివ్రతయని చెప్పుచుంటిని.

బిల్వ—నిన్నదిపోషించుట కావేశ్య నాధ్యురాలా యేమి?

ప్రథమాంకము.

కామ — ఆపూర్వులుగణించిన ద్రవ్యమును స్త్రీరాష్ట్రయుగూడగలదా! యనను నీవుచెప్పినవల వేశ్యలనునమ్మరాదు కాని శ్రీహరి మాత్రమునటకి న గణికలలో బోల్పదగినది కాదు.

బిల్వ — అటులే కావచ్చును.

గీ. ముత్యములు [illegible] వెదురుల బుట్టినట్లు
భోగకాంతల శ్రీహరి పుట్టవచ్చు
పంచములలోన వరపతి [illegible] వ్రతలు కారె
[illegible] [illegible] [illegible] దియము రేల.

కామ — ఆది [illegible] [illegible]. కిన్నాక శేషము మాటచెప్పెదను.

చం. [illegible] వెను [illegible] శాస్త్రములు సంస్కృతనాటకముల్ బఠించె న
మ్మనమున [illegible] సుమ్ముల [illegible] మోహముగా హాయించెగాన సం
[illegible] గున్ మోహము [illegible] గుణ [illegible] మాదని శ్రీహరి దానియోగ్యత
[illegible] [illegible] బోయి [illegible] మాయ [illegible] సాధ్వియగు [illegible].

బిల్వ — ఓహో! సంస్కృతమునుగూడ నభ్యసించినదిగా! నీవెచెప్పి తివా యేమి?

కామ — నన్ను మించిన [illegible] స్త్రులవారి పన్నిదనభ్యసించినది.

బిల్వ — [illegible] వదాని మేళములపచారములనెన్ని వయయితెలంచెదను.

కామ — కులవిద్యలగుటచే న [illegible] మేయము [illegible] గినదికాని పరస్థల ములకు మేళములకు [illegible] నాచారములేదు. అతిథియే కాదు.

గీ. పాలకడలి [illegible] బాల [illegible] చంద్రుని రేఖ
కలినాక పుత్రి [illegible] శ్రీహరికిని
బుట్టసర్వకళలు బూ [illegible] ర్ణంబుగా నేర్చె
దానిచక్కదనము [illegible] తరమె పొగడ.

బిల్వ. — ఓహో! దాసికొకపుత్రి కూడకలదా?

కామ — నివంతసులభముగ [illegible] [illegible] [illegible] [illegible] వ్యుతి [illegible] కళల [illegible]

బిల్వమంగళ అను చింతామణి నాటకము.

నొప్పుమణిపుత్రిక. విద్యావివేక సౌందర్యాదులచే దల్లికిగూడ
కీర్తిదెచ్చినది యేమందువా—

సీ. షోడశసత్కళా । శోభితంబగుచంద్ర
మండలంబావెల । నగుపమోము
పద్మగంధోపేత । ధర్మభంజకయన బో
లుచునాశ్రీహరి । పుత్రిమేను
లావణ్యమెల్లనీ । లాగున జన్మించెనా
యన దోచునా । నాతి సొబగు
సంగీతసాహిత్య । సంపదలాముద్దు
గుమ్మయై పుట్టెను । సుమ్మి నిజము

గీ. సద్గుణములకునిధి విలా । సలకునిల్లు
పరమధర్మస్వరూప కృ । పాసముద్రి
విమలవిజ్ఞానభూమి యా । వేశ్యపుత్రి
దానిబొగడంగ దరమెవా । గ్జ్ఞానికైన.

బిల్వ—ఏమిరానాయనా! ఆబోగపులంజ నొంతబొగడుచుంటివిరా!

కామ—వేయిమొదులకు. నీవుస్వయముగ దానినిజూచితివేని నాస్తో
త్యముచాలదని నన్నునిందింపకమానవు.

బిల్వ—సరియే కాని దానిపేరెవ్వరోయి? దానిగుణములప్పుడే మంచి
వని యెట్లుస్థిరీకరించెదవు?

కామ—మిత్రమా! పుష్పము విరియుటతోడనే దానిపరిమళము మంచి
దో కాదో అప్పుడే తెలియును. కానిదానినామమును నీవువిన
దగినదే చెప్పెదవినుము. ఏయది గీర్వాణనాథునకును సింహాసన
మో ఏమణిప్రశస్తము సర్వాభీష్టముల నొసంగునో ఆచింతా
మణినామమే యాబాలనామము. దానిగుణనిర్ణయ మెట్లు
చేసితివని యందువా!

ప్రథమాంకము.

సీ. రాజాధిరాజులు । రతిహీనరాజ్యల
క్ష్మిగ జేతుమనుచు న । మ్రించినారు
ధనికులువచ్చి చిం । తామణినిలువెత్తు
ధనమిత్తుమనుచు బా । దములబడిరి
నవరత్నములదాపి । భవనంబుగట్టింతు
మని వేడినార పు । రాధిపతులు
నీయిష్టమేదైన । నెరవేర్తుమనుచుగో
టీశ్వరుల్‌వచ్చి ప్రా । ర్థించినారు

గీ. ఎందరెన్నివిధాల నా । నందపరతు
మనుచు జెప్పిన యావేశ్య । తనుజసుంత
యైనసమ్మతి నొందక । యట్టివారి
దృణముగా జూచె వెల కాంత । వృత్తియగునె.

బిల్వ — ఏమీ మిత్రుడా! అబ్బురముగ జెప్పుచుంటివే.

కామ — నేనట్లు చెప్పుటలేదు. ఇపుడు చెప్పిన యంశములెల్ల దేశమెల్ల నెరింగినయంశమే. నీకు విద్యాగోష్ఠియు సత్కర్మాచరణపరత్వము వినా రెండవ గోష్ఠి లేదు కావున నీకు దెలియకపోవచ్చును. ఈయూరిలోనున్న నే జాతిపిల్లవానినైన నడిగితివేని నేను చెప్పినదానికంటె నెక్కువవినగలవు.

బిల్వ — ఓహో! అట్టివారలు వేశ్యలలోనుందురని నేనెన్నడును తలంపలేదు.

— నీవు తలంపకపోవుట ఆశ్చర్యములోనిదికాదు. యేమందువా. వేశ్యజాతి కవులచే నంతహీనముగావర్ణింపబడియుండుటచే నీవట్లు తలంచితివి కాని తొల్లిగండ[illegible]యను భోగకాంత నిత్యపతివ్రతయై విష్ణువుచే బరీక్షింపబ[illegible]ను దన పాతివ్రత్యమును గాపాడుకొనుటచేత శ్రీహరి ప్రత్యక్ష[illegible] వరంబు వేడుమన స్వామీ నాగర్భము

నజన్మించుమని ప్రార్థించెనట. నపుడాశౌరి యాగండికిని నదిగా
బ్రవహింపజేసి యందుదాను సాలగ్రామరూపముదాల్చి పుట్టి
నాడట. ఆసాలగ్రామములనే మనవారెల్లరు షట్చక్రిసీతారామ
ములనియు, మత్స్యమూర్తులనియు పేర్లతో నారాధింతురు. అం
తియెకాక పరమవిజ్ఞానియైన పింగళియను వేశ్యదత్తాత్రేయు
నకు గురువుకాలేదా కాపున వేశ్యజాతిలో మాత్రము మహా
పతివ్రతలు లేరా. గుణహీనలు తక్కినజాతిలో నున్నట్టులే వేశ్య
కులమున గూడగలరు కానిమనము యోగ్యురాండ్రను దలప
వలయునుగాని మక్షికము వ్రణము నెతకినట్లు అయోగ్యురాం
డ్రను మనము లెక్కకుదెచ్చుకొని తలంపరాదు.

బిల్వ—ఔను నీవు చెప్పినది నిశ్చయమే.

కామ—కాని నేనడుగవలసినమాట యొకటియున్నది.

బిల్వ—అదేదో నీవే చెప్పుము.

కామ—ఏమంగువా. అష్టరాజాధిరాజుల నిరాకరించిమరెవ్వని నాపె
న్వపుత్రిక వరించెనని యడుగవలయును. అట్లాగా విధముగా
వచ్చినవారిని నిరాకరించిన పుత్రికనుజూచి తల్లీ! నీవెవరిని వరి
చితివో చెప్పుమనిన నాచింతామణి

చం. వదనము ధామసుమండలము పాణి సరోజములం గుసిల్పి పై
పాదవిన వేసియూర్పులధరోష్ఠమునుం గమలింప నశ్రుధా
రలొలుగ మోవిపైబడి [illegible] రానసగ [illegible] జారియంత బ
య్యోదవశినాప్పి చంచల సుదృక్కులజూచెను రెప్పలార్పుచున్

అంతియేకాక ప్రతివచనమీయ దయ్యెను.

బిల్వ—సరే. ఇందువలననది ముగ్ధనాయికయని తేటపడుచున్నది కా
ని తరువాత నెవ్వరిని వరించెను.

ప్రథమాంకము.

కామ—ఆయంశమిప్పటివరకును తేలనేలేదు. అటుతరువాత దాసి యనేకవిధంబుల బుజ్జగించియడిగినపిమ్మటనలమినసిగ్గుతో మోమువంచి మృదుమధుర భాషణంబులతో దానొక్కమహానుభావుని బ్రహ్మతేజస్సుగలవానినొక్కనిస్వప్నమందుగాంచివరించితిననియు నెప్పటికైన నామహానుభావుండు సందర్శనమిచ్చిన వరింతుననియు లేకున్ననిట్టులేయాదివ్యమంగళమూర్తిని మనసా తలంచికొనుచు విరాగినైయుందునని ప్రత్యుత్తరంబొసంగెను. అది మొదలామహానుభావు డెట్లులభించునాయని దానితల్లి శ్రీహరి తలక్రిందులుగ దపంబుచేయుచున్నది.

బిల్వ—ఓహో! మిత్రమా కడువిచిత్రముగనున్నదే.

కామ—చిత్రమా అతివిచిత్రమా! స్వప్నగత పురుషుడు స్మృతికివచ్చినపుడు వేడియూర్పులనిగుడించుచు గన్నీరు మున్నీరుగ బ్రవహింప జేయుచు దపించుచుండును. దరువాత కొంతసేపటికి ధైర్యము దెచ్చికొని సత్కావ్యపఠనాదులచేతను సంగీతముచేతను గాలక్షేపము సేయుచుండును. వేయుచదువనేల నీవుగానకళతో శిష్యులకు బాఠముల జెప్పుచు నాకాచింతామణి యెదుట నిలిచినట్లేయున్నది.

బిల్వ—ఏమీ! సంగీతసాహిత్య ప్రశంస దెలిసినదనుటచే దానిని గొనియాడవలసినదే.

కామ—కొనియాడకతప్పనిమాట నిశ్చయమే. ఆచింతామణి యొకనాడు నాచెంతనొకశ్లోకము చదివి అర్థము చెప్పుమనినది. దాని భావము నాకుదెలియక వెల్లమొగమువైచితిని.

బిల్వ—ఏదీ ఆశ్లోకమును జదువుము.

కామ—శ్లోకం. కుసుమంపతన్నైత్యనాకతో । వదకస్మేస్పృహాయంతి
భోగినఃఅధిగమ్యరతంవ[illegible]గనాక్వమయత్సంకురు తేసుశిక్షితా॥

అనిచదువువరకు దానికి బ్రత్యుత్తరము చెప్పుటకునాకునోరాడి నదికాదు.

బిల్వ—ఓహోహో! ఆచింతామణి వైదగ్ధ్యము మెచ్చదగినదే. మిత్రుడా! దానియర్థమును జెప్పలేకపోతివా! సురతరలే, సురతరలే అని.

కామ—సరిసరి అన్నిటికేమిగాని నీవుమాటలన్నృతములని తలంపకయొక్కసారి ఆయెలనాగ సంగీత సాహిత్యాదులను నీవుపరిశీలింపవలయును అందుచేనీకుదోషంబులేదు నీయాజ్ఞయైన దాని నిందులకు దోడ్తెచ్చెదను.

బిల్వ—అట్టివిదుషీమణిని జూడదగినదేకాని దానినిందులకు దోడ్కొనివచ్చిన మాజనకునకు దెలిసిన వచకీర్తిపాలగుదును.

కామ—అటులైన బ్రాహ్మకుదెలియకుండ సన్నేశోడ్కొనిపోయెదను. నీవురాకతప్పదు. మార్గమునుండి యాలకించిన దానిసంగీతము వినదగియున్న లోపలకుబోవచ్చును లేకున్న మానవచ్చును.

బిల్వ—ఆమాటదలపగనే నాగుండెలు కొట్టుకొనుచున్నవికదా.

కామ—ఓపిరికివాడ! అట్లుభయపడకుము. నీమనసునకు నీకేఅధికారము లేకున్న నగుబాటుకదా. నేనుజాముపొద్దువేళ వచ్చెదను. నీవుసిద్ధముగనుండుము.

బిల్వ—మంచిది అటులేపొమ్ము. (ఇద్దరు నిష్క్రమించెదరు)

3 రంగము:—చింతామణి గృహము.

[చింతామణి ప్రవేశించును.]

చింతా—అన్నన్నా! నాయదృష్ట మెట్లున్నదోకదా.

చం. అనిశము బిల్వమంగళమహాత్మునియందుమనంబులగ్నమయ్యెను నను నాత్మపుత్రిగతి నేర్పుమనుండెడు కామశాస్త్రిమా

టను చెవినాలకించెనొ చక్కఁగాలునసయ్యాది రోశాలాదియుం
చును నిరసించెనో యకట సూనృతయు దోఁచదికేమి సేయుదున్.

ఆకామశాస్త్రిగారు సహజ పాండిత్యము గలవారగుటచే నా గుణంబులా సూరదాసుఁ డెంతజెప్పకుండునా! ఆమహానుభావుఁడు, రసికుఁడు కాఁడా! ఇంతకును నాకులదోషము నన్నిపుడు చింతాసముద్రమున ముంచుచున్నది.

చం. వెలవెలులన్న గానము విశేషమునైనను గానరాదు భూ
తలమున నేమి పాపమొ యదృష్టముఁజూడఁగ సౌందర్యనైన సా
ధ్వులు కొఱ రారొ యింతకును దుష్ప్రపుబుట్టకు నాత్మమానముల్
లుచుటె గొప్పదోషమిక నే వెలుపఁచింపఁగనేల దైవమా.

ఇంతకును మాకులీనులలో గొందరు ధనకాంక్షచే ననేకుల ను సహవాసులని ప్రసిద్ధించుటచే స్త్రీజాతికే ఘోరమైన యపకీర్తి యు నూన్యస్త్రీ దోషమే సామాన్యము లేదు. మాన్య రాజులు మాత్రము మోహమున మాకుఁగూడ నున్ననేమి స్వార్థము. క్రిందుగా వారు నాత యుండి మానరు.

చం. తొలిజన్మంబునఁ జేసిపాపములచే నీదోషంబుగా జేసెనో
యింకోనిప్పుడు వేశ్యకున్ జననమై యింతేతి జాతిల్లగా
గలిగెన్ దుర్గుణవృత్తివో ప్రజనితా నమాకాంతా! కృపన్ బ్రహ్మమా
గళించన్ భర్తగఁ జేయవే సరితిపుల్ గళ్యాణముల్ బొర్పవే.

శ్రీహరి——(ప్రవేశించి) చెల్లెలా చింతామణీ! ఏమిచేయుచున్నావు.

చింతా——అమ్మా! కామశాస్త్రిగారు వచ్చినారా! ఏమని చెప్పినారు.

శ్రీహరి——బాలా! ఆయన యిప్పుడో యికనో వచ్చును. నీవు చింత నొందకుము. బిల్వమంగళ మహాశయుడు సమ్మతింపగలఁడు.

చింతా——అమ్మా! నీవు నాకు ధైర్యము చెప్పెదవు కాని నాకు నమ్మకము లేదు. యేమందునా! ప్రభాతకాలముననే లేచి నిత్యక

ర్యానుష్ఠానముల నెలవేర్చికొని సూర్యనమస్కారాద్యగ్ని కా ర్యముల నిర్వర్తించుకొని స్మారదాసుడని ప్రఖ్యాతివడసినయీ కర్మపరతంత్రుడు వేశ్యాజాతియందు బుట్టిన నన్ను స్వీకరించు నా! అది పట్టికల్ల.

శ్రీహరి—పిల్లా! అట్లునిస్పృహ జెందకుము. ఎపుడే వేళ నెట్టి భావముద యించునో ముందెట్టి కర్మలకు సిద్ధపడుదురో యెవ్వారు నిర్ణ యింపగలరు. విశ్వామిత్రు వంతటివాడు దేవవేశ్యయైన మేనక ను వరింపుమని బ్రతిమాలలేదా! కావున స్త్రీమహిమ యిట్టి దని చెప్ప నలవికాదు. నీవబలగుటచే నీకు దెలియక పోవచ్చు ను అయినను.

చం. సకిలకళారహాస్యముల ౹ జక్కగ నేర్చిన దానవీవు నా యకులమనంబులెల్ల వెల ౹ యాండ్రసుధాకరమండలాస్య చం ద్రికలకు వాడిచూపులకు ౹ దిగ్భ్రమ జెందికిలాంగెనంచు బు స్తకములగాంచ లేదె నిను ౹ జూచినయంత వరింపకుండునే.

చింతా—అమ్మా! ఆనుభావుడు గణికాగృహప్రవేశము నింద్య మౌచుదలంపక మనయింటికివచ్చిన గదా నాసంగీతసౌందర్యా దివిద్యలకానందించి సమ్మతించుట.

శ్రీహరి—తల్లీ! ఆభారము శామశాస్త్రిగారిమీద నున్నదికదా. అత డు రసపోషణజేసి నీసౌందర్యాది గుణంబుల వర్ణించి తనశక్తి యెల్ల ధారవోసి యాపుకుణోత్తము నిటకు దోడితెచ్చును. నీ వు సంశయింపకుము.

శామశాస్త్రి—(ప్రవేశించును.)

శ్రీహరి—శాస్త్రిగారు! దండములు. మీరాకు పోయిన కార్యమేమాయెనది?

శామ—సఫలమైనట్లె.

శ్రీహరి—అచ్చట నేమిజరిగినదో సవిస్తరముగఁ జెప్పి మాచింతాప
యలమట బాపుము.

కామ—బాలా! చింతామణీ! నీయార్బాటమును మానుము.

ఉ. నీమనసూపసారదను నిస్తులకావ్యకళావిలాస మ
ర్యాదల వాదిగోలిక మహాద్భుతమంచునుతించి చెప్పితిన్
గాదనలేక నీమృదుల గానము పాండితిజూచి వేడ్కతో
నీదినముందె వచ్చుటకు నాతఁడు బాసచొనర్చె నమ్ముమా.

చింతా—మహాత్మా! మీకనేక వందనములు.

ఉ. మున్నలరుక్మిణీసతికి మోదములొప్పగ కృష్ణుఁగూర్ప వి
ద్వన్నుతుఁడైన భూసురుని భాతిగమీకు మదీయవాంఛితం
బెన్నఁగ వేర్పునాదగును పుణ్యము చేత లభించినారు నే
నెన్నిభవాంబులందు భవదీయఋణంబును దీర్పగల్గుదున్.

కావున నావదన విహాస్యంబులే మీకు బ్రత్యుపకారమని త
లంచుచు కాని నామనస్సంకోచ మింకొకటియున్నది. పితృసమానులైన
మీచెంత సిగ్గువిడిచి చెప్పుచున్నాను. యేమందురేని.

మ. ననునాగాంసమునావిదగ్ధతయు నా నాదంబుగాఁగాంచి మే
లనునో లేదో యటంచు గంపితము నాస్వాంతంబు వేశ్యాన్వయం
బని నిందించునో కార్మికుండతఁడు నన్నాలించి పాలించునా
యని సందేహము నొంచుచుండె నిగమవ్యాపారుఁడై యుంటచే.

కావున నాబిల్వమంగళుఁడు నామాటలను గుణించి మీరు
చెప్పినపుడు నాయందాయనకు బ్రేమయున్నట్లు ముఖలక్షణములవల
న గనుగొంటిరా లేదా?

కామ—బాలా! ఆయంశమునిప్పుడు నిర్ణయింపనావశము కాదు. వచ్చి
నతిమ్మట నాతనివ్యర్థపుత్రిప్పళ్లు తిరుగునో అతనినిటకు దోడి తె
చ్చుటయే నావంతు.

బిల్వమంగళ అను చింతామణి నాటకము.

శ్రీహరి — వెఱ్ఱిపిల్లా! ఆవిషయము నీహావభావవిలాసాపాంగ దృష్టి విభ్రమ మధురాలాపములపై భారముపడియున్నది ఏమందువా.

సీ. కనుబొమల్ విరచిన / గంతునిచాపంబు
నెక్కు వెట్టినరీతి / నెసగవలయు
జూచితివేని యా / సూనాస్త్రశరముల
గ్రుమ్మరించినయట్లు / గొరలవలయు
చిఱునవ్వునవ్విన / శీతాంశుచంద్రికల్
వెదజల్లినట్టుల / వెలయువలయు
పలికిననమృతంబు / జిలికికర్ణసుఖంబు
నించిహాయ్ హాయని / పించవలయు
గీ. నడుమ కలహంసయోయని / నుడువవలయు
హావభావాదులకు / బలేయనగవలయు
నిపు కేవల రతివలె / నెగడితేని
వలచిబ్రతిమాలు బిల్వమం / గళఘనుండు.

చింతా — అమ్మా! నేనప్పుడెగలుపోలేను భగవంతుడొసంగిన. ఇన్ని సౌందర్యమును హావభావవిలాసలను దీసినైచికొని లేనిపోనివి తెచ్చిపెట్టుకొనజాలను. ఆపద్ధతికుంటా వృత్తిగసంచరించువారి దికాని నాయదికాదు.

శ్రీహరి — ఔనమ్మా! ఔను నీకిన్ని యిప్పులు చెప్పితినిగాని నేనుమాత్రము తెచ్చిపెట్టుకొనగల్గుదునా. మనపూర్వుల నాటనుండియు గులాచారముగ వచ్చుచుండుటచేత సంగీతసాహిత్యములు నేర్చికొని యేమహానుభావునో ఒక్కనిబతిగాజేసికొని కాలక్షేపము సేయుచుంటిమి. నీవునుమాయందరికంటె విద్యలలోనధికురాలవైసుగుణరత్నాకరివై సత్కీర్తినల మిన్నవైయుంటివి. అట్టినీకిప్పుడు కొరతగలుగదుకాని నీ [illegible]గ్గుచేదలవంచికొని పలుకకున్న

వ్యర్థురాలనితలంచును. నీవిద్యా విశేషంబుల నిర్భయముగ
జూపి సుప్రసన్నవదనవై మెలగవలయును. నీకు వేరెచెప్ప నేల,
గ్రంథములలో వర్ణింపంబడినట్లు సకలకళ్యాణనిధివై మారుని
సన్మోహనాస్త్రమువలె నటింపవలయును. మఱియును—

సీ. అధికమోహాతురలైనట్లు క్రీగంటి
చూపులతో నీవు చూడుమమ్మ
ముద్దరాలట్లు నీ మోమొకించుకవంచి
ప్రేమమున్నట్లు కన్పింపుమమ్మ
పడపుగత్తెలపోల్కి భయభక్తులనువీడి
యతియుక్తిమాటల నాడకమ్మ
పండినసామ్రాజ్యరమా దేవివలెనొప్పి
సరసవాక్సుమముల జల్లుమమ్మ

గీ. అతఁడసామాన్య భూసురుఁ డనఁగరాఁడు
సర్వమోహగిరి విజ్ఞానచంద్రుఁడతఁడు
యోగ్యతకు విద్యలకు మన సొగ్గుఁగాని
చిల్లరగుణంబులకు సంతసింపఁడెపుడు.

కావున నీవు ప్రవర్తించుపట్ల బహుభద్రముగ నుండుము.

కామ—శ్రీహరీ! నావావిషయమున చింతామణికి జెప్పవలసిన యావశ్య
కములేదు. దీనిగుణములు సాధ్వీలక్షణములుకాని జారిణీలక్షణ
ములుకావు. నేనికపోయి భోజనానంతరమున నాలుగుగంటలకు
బిల్వమంగళుని దోడ్కొనివచ్చెదను. ఆసమయమున చింతామణి
సంగీతముపాడుచు నమృతరసమును గురిపించుచుండవలయును
ఆసమయమున వీధినివచ్చునాతని హృదయమానందరసమగ్న
మై నాప్రయత్నములేకనే శ్రీయింటికితడు వచ్చేలాగున జేయ
వలయును. లేకున్ననితడు గ్రాంగట దుష్కరముకావుననిగానకళా

వైరాగ్యమును చేకూర్పఁ బూర్తిగజూపడలయ్యెను. నేడు మొదలు బయలు దేశసేవకుముందు దీక్షావర్తమాన మంపెదను.

చింతా — స్వామీ ! మహాప్రసాదము.

శ్రీహరి — అయ్యా ! ఈ కార్యమెట్లు నెరవేర్చెదరో. భారమెల్లమీదే. అమ్మా రమ్ము. నీకభ్యంగనస్నానమును చేయించి యింతలో శృంగారించెదను. (నిష్క్రమించెదరు.)

4 వ రంగము — పురవీధి.

[బిల్వమంగళుడు, కామశాస్త్రియు ప్రవేశించెదరు.]

బిల్వ — కామశాస్త్రీ ! నేడిదేమో యిట్టిసుశకునమైనది —

కామ — మిత్రమా! నేనంతవరకుబరీక్షింపలేదు. యేమిసుశకునమైనది.

బిల్వ — ఏమిసుశకునమనియా,

గీ. వికసితాంభోజ వదనయై వెలదియొకతె
రెండుచేతుల రెండుపూ దండలగొని
యువలవానితో సరసోక్తు లాడుకొనుచు
నెదురుగావచ్చె నవ్వుచు నేమియగునో.

కామ — మిత్రమా ! ఇది దివ్యమైన సుశకునము. కేవలముమహదానందమనుభవించెదవు. ఇకసంశయింపపనిలేదు.

బిల్వ — ఔను. నీవుచెప్పినది నిజమేకాని యెట్టియానందము చేకూరగలదని నీయభిప్రాయము?

కామ — ఏమో అదినేను నిర్ణయింపజాలను కాని

ఉ. గానముబాడి రాళ్ళు కరఁ గంగనొనర్చెడు జాణయౌటమీ
మానసమౌ వధూమణియ మానుషగేయ కళామృతంబుచే
బూనగజేసి మోదమును పొందగ జేయునటంచునెంతు వి
ద్యానిధివౌట నీకతన దాసిగ నౌల్ చరితార్థముల్ కదా.

ప్రథమాంకము.

బిల్వ — మిత్రమా! నీవు చెప్పినమాట సరియే, కాని నేను దానియింటికి వ
చ్చుటకు మనసొప్పకున్నది యేమందువా!

చం. పురమున బిల్వమంగళుఁడు భూరికళానిధి కార్మికుండు భూ
సురకుల పుంగవుండును, యశోవిభవుండని పేరుగాంచి యీ
తరుణమునందు నక్కలపోదక్ మృగనాథుడు చేరినట్లు, వ
ల్వరుహాసియింప నేనటకు బోవుటధర్మ్యము కాదెమిత్రమా.

కామ — సఖుడా! సర్వజ్ఞుడవు. నీవేయిట్లు పలికిన నేనేమందును.

సీ. అలవిప్రమూర్త్యాత్మకుండరుగుండు తన కాంతి
తతినింపకున్నట్టి తావుకలదె
కలుషాపహారిగంగా నిర్ఝరీవారి
చెలువొందవెలయని సీమకలదె
అఖిలాంతరాత్మయౌ నవ్యాజంబుచేత నీ
శ్వరుఁడులేనట్టి యుపాధికలదె
ప్రాణాత్మకుండైన వాయుదేవుడు సంచ
రింపక విడచిన పృథ్వికలదె

గీ. సర్వభూకుమావని స్థలముకలదె
జ్ఞానచక్షుస్సుకలవారి మానసమ్ము
లెందు గిరిగీన జెందునే నీకేలభయము
కాకులైనట్టి లోకులకేల జడిసెదు.

బిల్వ — మిత్రమా! తప్పక జడియవలసినదే! ఏమందువా!

గీ. గిరికినల్లిను గని కల్లుగాదలంచి
లోకులపవాద సేయ నాలోపముననె
మునిసురలెల్ల దివినుండి భువికిద్రోసె
గాన నపవాదమోక్షుప్రసంగంబు కాదె.

కావున నపవాదభయము తప్పక ప్రతిమనుజునకు నుండదగినదే.

బిల్వమంగళ అను చింతామణి నాటకము.

కామ—సఖుఁడా! ఏమిచక్కఁగ జెప్పితివోయి. దైవనిర్ణయమును గూడ నీవు తప్పింపగలుగుదువా! నీమాటలెంతయు నాశ్చర్యజనకములుగ నున్నవిసుమీ!

మ. భగవన్మతుం డపవాదదోషమును నీపై బెట్టగానున్నచో
వగలన్ బొక్కుచువార్ధిలో నడఁగినన్ బాతాళలోకాద్రి భూ
రిగుహాంత స్థలిఁడాగినన్ గదిసి యాక్రీన్ బెట్టఁజాలదే
తగుదే యీశ్వరనిర్ణయంబు గను నీవన్ దథ్యంబుగాఁ జెప్పుమా.

కావున నీపిచ్చిమాటలను మానివేయుము. నిజముగ నపవాదదోషము నీకు సంభవింపనున్నపుడు నీగృహమునందు వేయిపెట్టెలలో నడఁగి మడఁగిపడియున్నను నీకు రాకమానదు. రానపుడు నీ వెన్ని వీధులు శిగను పూవులను జుట్టుకొని తిరిగినను రాదు. కావున సకలకళాసాహితీచక్రవర్తివైయును వేదముకూడ నభ్యసించియుంటచే నీకు ఛాందసత్వము పోలేదు. అదిగో సంగీతము వినవచ్చుచున్నది. ఇక రెండడుగులు నడచితివేని బాగుగ మార్గమునుండియే వినవచ్చును. ఆ సంగీతము నీ కర్ణముల కమృతప్రాశనముగ నున్నచో నటకు బోవుదము. లేకున్న మనము వచ్చినత్రోవనే యింటికి బోవుదము.

(తెఱలో సంగీతము వినవచ్చును.)

బిల్వ—ఔను. సంగీతము ప్రారంభమైనది. ఆభవనము చింతామణిదేనా యేమి?

కామ—ఆ అదియే చింతామణి భవనము. ఆ పాడునదియే చింతామణి.

(ఇద్దరు నిలచి సంగీతము నాలకింతురు)

చింతామణి—(తెఱలో బాడుచున్నది)

బిల్వ—కామశాస్త్రీ!

గీ. కిన్నరీనాదమో వల్లకీస్వరంబొ
పల్లవింపగఁజేసెనీ పాదపముల
గాక చింతామణీ కల కంఠరవళి
యైన నిట్లు మనోహరమై తనరునా.

కామ—మిత్రమా! ఆచింతామణీ గాత్రమధురిమ నేనిదివరకు విని యుంటచే దప్పక చింతామణియే యని చెప్పుచున్నాను.

బిల్వ—నీ వతిశయోక్తిగ జెప్పుచున్నావు కాని అయ్యది చింతామణి గాత్రరవళి యని నేను తలంపను. అయినను నింకనూ పరీక్షించుదము.

చింతా—(మరల నీటిలో సంగీతము)

కామ—ఇప్పుడు స్పష్టపడినదా?

బిల్వ—ఇంతమాత్రమునచే స్పష్టపడుట నేను నమ్మజాలను.

కామ—(తనలో) ఇతడు దానిని స్వయముగ జూడదలంచి యిట్లు పంతము లాడుచున్నాడు కాని యెరుగక కాదు. ఇప్పటికి నాప్రయత్నమే కొనసాగినదని తలంపక మానను. (ప్రకాశముగ) మిత్రమా! అట్లైన నీవు స్వయముగ జూచితివేని నామాటను విశ్వసింతువు. రా రమ్ము. లోపలకు బోవుదము (చేయి పట్టుకొనును)

బిల్వ—ఆ ఆ. నేను లోపలకు రాను. నన్ను బలాత్కారము సేయకుము.

కామ—నీవు స్వయముగ జూడకున్న నీకీయనుమాన మెట్లుతీరవలయును.

బిల్వ—తీరదు కాని,

గీ. కాళ్లు గడగడ వడకె మేకంపమొందె
గుండెఝల్లని కడు కొట్టుకొనగసాగ

నెటుల చింతామణి గృహంబు । దిటముబూని
చేరువాడను మితిమించె । సిగ్గు సఖుడా.

కామ—ఓహోహో నీవు బిగ్గరగ మాట్లాడకుము. యెవ్వరైన నీమాటలు విన్న నవ్వెదురు. నీపాండిత్యము సర్వమునీపట్టున నధీరుడవై వ్యర్థము జేసితివి. కొంచెము ధైర్యము దెచ్చుకొని నావెంటరమ్ము. అదిగో ఆమేడపైనుండి చింతామణి పరిచారికలు మనలజూచి యేదియోచెప్పుకొనుచు నవ్వుచున్నారు. భయముదక్కి రమ్ము. కాలవిళంబనము జేసితివేని యనేకులు వ్యర్థముగ ననుమానింతురు. యూరకపోయి యొకసారి చూచివచ్చుటకే యింత కావలయునా?

బిల్వ—అన్నన్నా! ఏమిసేయుదునోయి.

గీ. ఇంతవరకు వచ్చి చింతా । మణి గృహంబు
జేరక మరలిపోవ । సిగ్గుకలుగు
జొచ్చితేని పరులుచూచి । హాసింతురు
నేయిముందు వెనుక । గోయితెలప.

కామ—ఇక్కడినుండి సందేహించుట మిక్కిలిపొరబాటు. మరల నెవరైన వచ్చె[illegible]. కావున వేగరమ్ము.

(నిష్క్రమింతురు)

---

౫ వ రంగము:—చింతామణిగృహము.

[చింతామణియు, శ్రీహరియు బ్రవేశించెదరు.]

చింతా—(గానము బాడుచుండును)

శ్రీహరి—బిడ్డా! ఆమహానుభావుడు మనగృహములోనికి జేరుచున్నాడు. సంగీతమున నీసామర్థ్యమెల్ల జూపవలసిన తరుణమిదియే. సిగ్గుపడకుము.

[బిల్వమంగళుడు, కామశాస్త్రి ప్రవేశించెదరు.]

చింతామణి— } (లేచి) మహాత్ములార! మానమస్కారముల నంగీక
శ్రీహరి— } రించి యీ స్వల్పాసనముల గూరుచుండుడు.

బిల్వ—కళ్యాణపరంపరావాప్తిరస్తు. మీరును గూరుచుండుడు.

కామ—ఇష్టకామ్యార్థసిద్ధిరస్తు.

శ్రీహరి—(చేతులు జోడించి) స్వామి! బిల్వమంగళమూర్తి,

చం. పరమపవిత్రమయ్యె దమ । వంటిమహాత్ముల పాదధూళి మా
శిరములదాల్పనేట గవి । శేఖర! కేవల భాస్కరుండు మా
యురవున శాంతుడైన కరుణ । నేలగవచ్చెనటంచు నెంతునో
నరవర! మీప్రభావము ల । నంతములంచు ధరిత్రిమ్రోగెడే.

కామ—అగునులే. మహాత్ముల ప్రభావచంద్రికలు జగమెల్ల వ్యా
పించియే యుండును. ఆయంశము నెఱుంగనివారెవ్వరు. కా
ని నిపుడీకి గానవైభవము వారినిటకు నాకర్షించినది. ఎప్పు వే
దుగోడవల విరింపక యూరకుండును. సంగీతమును నాగి
నిమ్ము—

శ్రీహరి—కామశాస్త్రిగారు అనుగ్రహించి యొక్కసారి నాయానంద
మును వెలిపరచుకొననిండు. స్వామి! బిల్వమంగళమహానుభావ!

గీ. అమితమిథ్యాస్తుతుల । జేయునాటవెలది
యుంచుదలపోయరాదు మీ । స్వాంతమందు
వారసతులప్రకృతి మా । వంశమందు
మందునకునైన లేదిది । మాయకాదు.

సామాన్యముగ వారకాంతలు మిథస్తోత్రములను జేసి హా
వభావవిలాసముల జూపి వశపరచుకొన ద్రవ్యమెల్ల హరించి చేతికి
ముష్టిచెంబు. ఇప్పించి తిరిపెము నింతురనియు పవిత్రములైన తను
మానముల నొక్కరూకకై దా[illegible]యోగ్యతల నరయక బరులకు

విక్రయించు లంజలనియు వారియిండ్లకు బోగూడదనియు యొక పెద్ద వాడుకకలదు. ఆవాడుకను గుఱించి తరువాత మనవిజేసెదను. మావంశములోని కాంతలు పూర్వమునుండియు బెద్దలను సేవించి సంగీతసాహిత్యాదులను నేర్చి ప్రాయము వచ్చినవెనుక నొక మహాపురుషునగ్రకులీనుని జేపట్టుటయు ఆజన్మాంతము వారినే భర్తగ బరిగణించుటయు బరపురుషులు నిలువెత్తు ధనమును బోసెదమని బ్రతిమాలినను సమ్మతింపకుండుటయు నీవిధమున జీవించుచుండువారము. మఱియు మాజీవనములను పూర్వార్జితవిత్తముచేతను భూవసతివలనను జరుపుకొనుచుందుము కాని వరుని నిర్బంధముజేసి ద్రవ్యమును లాగి పకీరులను జేయు నాచారము మాకులమునకు లేదు. యీ కారణముచేత మేము పతివ్రతలమని గర్వపడుచుందుము. నేనింతవరకు దమతో మనవిజేసికొనుట స్వోత్కర్షను వెల్లడిచేసుకొనుటకు గాదు. మమ్ములను దక్షిణ వారస్త్రీలువంటివారినిగా దలచి మాయింట నడుగువెట్టుటకే సందేసితిరని యింతగా జెప్పుకొంటిని. సంగీతము వినకుండ ముసిలిది ... బడనలోనికి దింపిరని మీరు నన్ను నిందింపకుడు. శ్రమ యిచ్చినందులకు క్షమింప బ్రార్థించుచున్నదానను.

బిల్వ—నీపేరే శ్రీహరికదా.

శ్రీహరి— చిత్తము. మీపాదదాసురాలట్లు పిలువబడుచున్నది.

బిల్వ—బాగు బాగు. నీయోగ్యతకు సంతసించితిని.

కామ—శ్రీహరీ! నగోడన ... బోదుము. నీపుత్రిక గానవిద్యకవిసార్వభౌములు వీరి యానందించినగదా సార్థకమగుట.

శ్రీహరి—చిత్తము. అమ్మాయి సంగీతమును బాడి లోపములను మహానుభావులచెంత దెలిసికొనగలదు. అమ్మా! వారియాజ్ఞను గైకొనుము.

చింతా—మహాశయుల అజ్ఞకొఱకే వేచియుంటిని.

బిల్వ—మంచిది. అటులే గానమారంభించుము.

చింతా—మహాప్రసాదము. (సంగీతము బాడును)

బిల్వ—(తలయూచుచు) హాయి హాయి. బలే బలే చింతామణీ. మంచిసంగతి వేసితివి.

చింతా—తలవంచిన మనస్సును సూచించి మరలగానమారంభించును.

బిల్వ—మిత్రమా! కామశాస్త్రి! జంత్రీరవమని వాదించిన నావాదమునకు నపవాద ఘటిల్లినదోయి! నేనిప్పుడెటులున్నానో తెలియకున్నది.

ఉ. గానకళారమాస్వరస ౯ శాండసుతాబ్ధి తరంగడోలికా ।
మానసుఖంబుగం జెనో! యి నూతనమోద మహాబ్ధిముంచితో ।
గానసురాంగనాశతసు ౯ కంఠమనోహరగీతికామృతం ।
బానుచుస్వర్గలోకసుఖ ౯ మానితినో వచియింప లేనికన్॥

ఆహా! అనుపమానముగదా!

కామ—(తనలో) మామయ్యగారికి చింతామణి గానసుధారసము తలకెక్కినది. ఇఁక గానమునకు జోపడగిలినదనుట నిశ్చయము. (ప్రకాశముగా) మిత్రమా! అట్లు అనుమానమని పలుకకుము. ఏదో కొంచెము బాగుగనుండును. కాని నీవంటికళానిధి మెచ్చదగినది కాదు. ఇంతకుమున్ను నేనునీతో జేసినవాదమునకు మాత్రము సరిగనుండగలదు. చింతామణీ! ఏదీ మరలనొకగీతిక పాడుము. నీప్రస్తాయము రచించినది.

చింతా—చిత్తము. దేవరకటాక్షము.

ఫరుజురాగం—ఆదితాళము

పాట. లలితలవంగలతా నిలయేసుమ । మిళితపర్యంకతలే । ఖేలతి ।
రాధిక యాయదురాజ శ్రీకృష్ణో । పరిమళ శోభితవాయు వి
[హారే॥ లలిత॥

2. ప్రినవమరం దాస్వాదనలాం స । బంభరగీతా వైభవ కలితే ।
రాధికయాయదురాజ శ్రీకృష్ణో॥

బిల్వ—బళేబళే వయస్యా! ఆనందము పరమానందము బ్రహ్మానందము చెలికాడా!

కామ—చెలికాడా! ఏమి యింతమాత్రపు విద్యకేనా యింత మెచ్చుకొనుచుంటివి. కొంచెము సేపుకూరుచుండి దాని సాహిత్యమునుగూడ బరీక్ష సేయుము.

బిల్వ—కామశాస్త్రీ! ఇప్పుడుచి తామణి పాడినగీతికలోని పదగుంభనము చేతనే యీచెలిసాహిత్య చింతామణిగా తెలిసికొంటిని.

శ్రీహరి—మహాత్మా! మాపిల్లకి పుముద్ది రాలు. దానివిద్య తమబోటివిద్వాంసులు మెచ్చుకొనదగినంత విశేషముగనుండకు గనుక దోషములను క్షమించెదరుగాక.

బిల్వ—ఆ, ఆ, అట్లుకాదు. మిప్పలసంస్తవనియముగనున్నది. ఇంతకునునేను బరీక్షించుటకు రాలేదు. మరియు నొక్కశ్లోకముచు వినవలయును.

శ్రీహరి—తల్లీ శ్లోకమునుజదివి మహాత్ముల కరుణబడయుము.

చింతా—శ్లోకం॥ వాచోమాంగలికీః ప్రయాణసమయేజల్పత్యనల్పాజనే ।
కేళిమందిర మారుతాయనముఖే విన్యస్తవక్త్రాంబుజా ।
నిస్వాసగ్లపితాధరో పరం తత్వాప్సారని వత్సీరుహా ।
బాలాలోలవిలోచనాశివ శివపాణేశ మాలోకతే॥

బిల్వ—బాగుబాగు మంచిశ్లోకమును జదివితివి చింతామణీ ఏదీ దాని యర్థము నొకసారి చెప్పుమా.

చింతా—ఆర్యా! దానియర్థమునుమీాసన్నిధానమున నేను చెప్పగలనా

బిల్వ—నీకుభయము లేదు చెప్పుము.

చింతా—అట్లైన దానిసరియైన యర్థమిచ్చు తెలుగుపద్యము నొక దానినల్లితిని దానినిజదివెద నాకర్ణింపుడు.

బిల్వ—ఓహో! నీవుగానచంద్రికవే కాక కవయిత్రివికూడనా సరి అట్లైన మిక్కిలిసంతోషము. చదువుము.

చింతా—చ. ధవునిప్రియాణవేళనుహి । తప్రకరంబులుమంగళంబునీ
కవునన గేళిమందిర గ । వాక్షమునన్ ముఖపద్మమాని, యు
శ్రువులతివేడి యూర్పులను । సొక్కినమోవినిరాలి యూరగా
మివిలినతుంపురుల్ చనుల । మెల్లననాన్పవిలోలనేత్రియై
శివశివ! యెట్లుసైతునని । చేడియనాధుని గాంచెనాత్రియై।

బిల్వ—బాగుబాగు. చింతామణీ నీవునిజముగ జింతామణికే తగుదువు ఆహా ముగ్ధానాయికా వర్ణనమెంతచక్కగ జేసితివి ! కవయిత్రీ!

శా. సాహిత్య విశేషసంపదయు । నీనిర్ణిద్రవాగ్మాధురీ
భాసత్వంబును నీవివేకమహిమ । మాపాండిత్యమున్ గాన వి
ద్యాసంపూర్ణత నెన్నగానగమె । గాంధర్వాంగనాకోటులున్
సామ్యంబును బొందగల్గుదురొ । కో నీరంధ్రపీనస్తనీ.

చింతా—మహాత్ములకు నాయందలి వాత్సల్యమట్లు పలికించుచున్నది గాని నేనంతటిదాననుకాను.

బిల్వ—కాదు కాదు. నేనుసత్యమునే చెప్పితిని. నివంటి సర్వకళానిధానను నేనెచటను జూచియుండలేదు.

కామ—మిత్రమా! నామాటలయందతిశయోక్తిలేమికద.

బిల్వ—లేశములేదు. యీబాలామణి గుణగణంబులు వర్ణించుటకు మనమెవ్వరము చాలము.

చం. సరసకళాప్రపంచమున । సారము గేయకళావిలాస సుం
దరమును నీవెలంది యవ । సారమటంచు దలంచువాడ నా

సరసిజసంభవుండు తన । చాతురినెల్ల వ్యయంబుజేసి యీ
తరుణిని సృష్టిసేసెను గ । దా! మతియింపగ నాకుశక్యమే.

కామ—చెలికాడా! నేను నిన్ను దీసికొనవచ్చుటచే నన్ను సంతోష పరచుట కిట్లనుచున్నావుకాని నిజమునకంతటిది కాదు.

బిల్వ—మిత్రమా! అట్లుకాదు.

సీ. ఈరామలావణ్య । వారాశిలు నాదు
నేత్రమత్స్యములీద । నేర్చెనుమ్మ
యీవేమగాన సుధా । లేపనమున నా
మేను సుఖాంభోధి । మెలగెనుమ్మ
యీకురంగేక్షణా । లోకనశరాసార
మున మదీయాకృతి । మున్గిపోయి
యీమోహనాంగి చిం । తామణి సౌందర్య
మనకోలంకున స్నాన । మాడుచుంటి

గీ. ఐచ్ఛికానంద వార్ధిమ । హాత్తిముగ .
పొంగిపొరలుచు నమిత । తరంగములను
ముంచివైచెను నన్నుద్ధ । రించుమోయి
మిత్రుడా! మతిచెదరె । నేమియొనరింతు.

కామ—(తనలో) ఇక నవివేకచంద్రునకు జింతామణి కటాక్షపాశ విషము తలకెక్కినది నేనికనుండరాదు (ప్రకాశము) సఖుడా! గుణగణంబు లిదివరకే చెప్పియుంటిని కూరుచుండుము నేనిపుడే వచ్చెదను (నిష్క్రమించును.)

శ్రీహరి—మహాత్మా! అవల దాసియొందులకో పిలచుచున్నది. (తొలగును.)

బిల్వ—బాలా! చింతామణీ (చేతులుపట్టుకొనును.)

చింతా—(సిగ్గు నభినయించి తలవంచుకొనును.)

బిల్వ—క. రమణీ! అద్భుతమగు నీ
రమణీయాకృతికి గాన రమయుచు నాస్వా
తము మహదాంబుధిలో స్నా
నము సేయుచునుండెను మ్మి నళినదళాక్షి.

చింతా—మహాత్మా!

చం. కులముగ వారకాంతయని కొంచెముగా దలపోసి మీరు మా
నిలయము చేసుకొంట ధర నీ సురవృత్తికి నింద్యమంచు లో
దలచెదవారు మారరపరి తాపము బట్టగలేక నాకరం
బుల గ్రోలుచు వేసటలు పోలును త్వాదృశ పండితాళికిన్.

బిల్వ—తరుణీ! నీవట్లు పలుకకుము.

ఉ. మాంచితిని చెడ్డమ్మో సఖుని మాటల నిరిలయంబు సేసితివే
నంచిని దివ్యమంగళవి శేషరమాస్పదలై నిన్ను నే
నాంచి మోహితుర్పగల గానకళావిభవాపుహాలు నా
లి చిని గన్నియుగ్మము ఫలించ విశాలిసహింగ సేయుమిం.

చింతా—స్వామీ! బిల్వమంగళ మహాశయా. మీరట్లు సెలవిచ్చిన నేనే
మందును.

చం. కులసంబలన్ల సౌభాగ్యడగు కో విభునొక్కండె మేలబ్బాణయిల్
నిలచెదుదాక యేలునను స్వయమున్ గౌరవించి పెండ్లియై
యులజరిలు మహార మస్త కేచ్ఛల దన్యముడోచు వాని కాం
తల మదియొంచరాను గుణ ధామ! మమున్ ధరణి తలస్ఖలవన్.

బిల్వ—ఓహో! చెలీ! మీవంశ ప్రవర్తనము సాస్తవనీయంబని నేను
మున్నె వింటిని. నీపూర్వాచార పరికారమే నన్నును యేలుకొను
ను. నేను నిన్నాజన్మాంతము బత్నిగా గైకొందును.

చింతా—మహాత్మా! మీరట్లు వచించిన నేనేమందును.

చం. జనకుడు వారకాంతల ప్రి ॥ య సక్తిని మానుమటంచు దిట్టినన్
గినుకవహించి భార్యపడ ॥ గెంటిన బంధువులెల్ల నవ్వినన్
మనసున రోసినాదయిన ॥ మాటదలంపరు మీవియోగ వ
హ్నిని దపియింతునేనిదియ ॥ నిశ్చయమా క్రియకో బుధాగ్రిణీ.

కావున నశాశ్వతవస్తువుల కాశించి తుదకు వైక్లబ్య మనుభవించుట కంటె నాదినిష్ఠురమే శ్రేయము. కావున నన్నువిడువుడు.

బిల్వ—ప్రియురాల! ఇదియానీజపువు. నీవందులకు సంకోచింపకుము. నాయర్థాంగి నన్ను ద్యజించినను నాజనకుండు నన్ను గృహబ హిష్కారముజేసినను సునీజనులాదరుచు నీకిది తగదనివారిం చినను నాకంఠంబున బ్రాణవాయువు లున్నంతవరకు నిన్ను విడుచువాడనుకాను. ఇదేమనో నిశ్చయమును జెప్పెదవినుము.

సీ. చింతామణీ నామ ॥ సీమంతినీమణి
నదన లక్ష్మియెనాకు ॥ నైభవంబు
చింతామణీ వార ॥ కాంతాధరామృత
పానమె నాకు శ్రీ ॥ వనధనంబు
చింతామణీకృపా ॥ కాంతవీక్షణపుష్ప
మాలనేనాకు సా ॥ మ్రాజ్యచిహ్న
చింతామణీసమా ॥ శ్లేషసౌఖ్యమెనాకు
బ్రిధిత బ్రహ్మానంద ॥ పదవిసుమ్ము

గీ. సతియు జనకుండు లోకముల్ ॥ సమయుగాక
నిత్యకళ్యాణి చింతా ॥ మణిపురంధ్రి
నాయెమటచున్న జాలదా ॥ వేయుగోల
కాన నన్నేలుకొనదగు ॥ గాంతునిగను.

చింతా—మహాత్మా! ఈమాటలు త్రికరణశుద్ధిగ బలికినవా కావా

అనినాకు సంశయముగాడముచున్నది. యేమందురా! నాకునా జన్మాంతమొక్క వరునే సమకూర్పుమని నిత్యము శ్రీకృష్ణ పరమాత్మ నారాధించుచుంటిని. నేటికాపరమేశ్వరుని యనుగ్రహమున మీరులభించినారు. లోకములో బురాణవైరాగ్యము స్మశానవైరాగ్యము ప్రసూతివైరాగ్యములవలెతత్కాలపేరిమ చేత నన్నిపుడు స్వీకరించి వారకాంతకదాయని తుదకు నిరసించి వీడకుండ నాజన్మాంతమును విడువనని యభయహస్త మొసంగిన మీయాజ్ఞకు బద్ధురాలను.

బిల్వ — చింతామణీ! నాచిత్త మశాశ్వతమని తలచకుము. త్రికరణశుద్ధిగ నిన్ను భార్యగ గ్రహించితిని.

చింతా — ధన్యురాలైన మనోహరా! (బిల్వమంగళుని చేయిపట్టుకొని)

సీ. ఛాయాసుతా దేవి ¦ జలజాప్తుడునుబోలి
రోహిణీచంద్రుల ¦ రూఢి మెఱపి
లక్ష్మీసరోజాక్షు ¦ లక్షణంబులమించి
పార్వతీశంకర ¦ ప్రతిభ నెగడి
వాణీపితామహు ¦ వైభవంబులనొప్పి
సత్యధర్మంబుల ¦ సరణి జెలగి
అర్థశబ్దంబుల ¦ యట్టులవిలసిల్లి
పరిమళప్రసవసం ¦ పదలబాదలి

గీ. కృష్ణపరమాత్మకృప ¦ మనమిద్దరమును
కలసిమెలసి సుఖంబుల ¦ గాంచవలయు
శుకసమానుల మీలీల ¦ లకును నేను
సుకృతముగ నోచుకొంటినో ¦ సూరివర్య.

(ఇద్దరు నిష్క్రమించెదరు)



బిల్వమంగళ

అను

చింతామణినాకటము.

ద్వితీయాంకము.

1 వ రంగము:—బిల్వమంగళగృహము.

శాంత—(ప్రవేశించును) ఆహా పరమేశ్వరా! నీవిలాసము లద్భుత
ములుకదా.

చం. జలనిధిభూమిగా ధరణి । సాగరమైనటు రేణు వద్రిగా
కులగిరి మృత్కణంబుగను । కొంచెపు బూరిని వజ్రమానకముల్
కులిశము గడ్డిపోచవలె । ఘోరదవాగ్నిని శీతలంబుగా
జలువను తీవ్రవహ్నివలె । జయ్యనమార్చెద వెంతవాఁడవో.
ఏమందునా!

చం. సకలకళావిశారదుని । సాధుజనస్తవనీయుధర్మశీ
లికుని వివేకచంద్రునిస్మ । రించిన బాపమువోవు నాదు నా
యకుఁడల బిల్వమంగళుని । హత్తుని వేశ్యలపాలుచేసితే
యకట! పవిత్రయజ్ఞముల । హవ్యము కుక్కకు జేర్చినట్లుగా.

నిన్ననవలసిన పనేమున్నది. నాప్రాణేశ్వరుని నావివేక చంద్రుని నాస
కలకళా విధాతను ననవలసిన పనేమున్నది. ఇదియంతయు నాకర్మఫల
మే అంతియేకాకున్న.

సీ. అపరవాణీ నాథు । నఖిలబాలముల్
శిష్యులకేవేళ । జెప్పువాఁడు

నెట్టివిద్వచ్ఛ్రేష్ఠు । డే తెంచినను వాని
చేతనే స్తుతిగాంచు । ఖ్యాతివాఁడు
నిత్యకర్మలయందు । నిపుణుఁడై భాస్కరో
పాసనా తేజుఁడై । వరలువాఁడు
అమితసంపదలచే । నభ్యాగతులకర
చేతి వైకుంఠమై । చెలగువాఁడు

గీ. అట్టి సుగుణార్ణవుండు నా । ప్రాణనాథు
డకట! యిపుడొక వేశ్యయేహ్యాపు । సుఖమున
కాసపడినను గడకంట । నైనగనక
యుంట నాకర్మఫలమెన । నొందెనిపుడు.

హా గోపాలకృష్ణా! ఆశ్రితజనచింతామణి! నానాథునాదరము గాంచుటకా చింతామణి తొలిజన్మమున నెంతసుకృతముజేసెనోకదా. స్వామినన్ను నాప్రాణేశ్వరుండనాదరముచేసినటులే నీవునునన్ను నాదరణమునుజేసినావు యేమి దువా!

మ. పతియేదైవముగా । నెవరునిరత । భావించునో ఆపతి
వ్రతకున్ ధారుణినెట్టి క్లేశముల సం । భావింపవచ్చున్ సదా
శ్రుతులెవాకొనుచుండు నాశ్రుతులు నీ । వేకావవేమో దేవ! నా
గతికిన్ మూలమునివటంచు పలు । కంగా జెల్ల దేశ్రీహరీ.

కానినునీకు జెల్లదు.

సీ. ఒకరికి టబతిసి । వేరొకరి కిటు నిన్నును
దర్శించుచుండనే । ధన్యచరిత
ఒకచేతినావరు । నొకరిచేతనిను బూ
జించుచుండగ లేదె । చిన్నికృష్ణ
ఒకసారినానాథు । నొకసారినినునాత్మ
దలచుచుండనె యను । కులశశాంక

ఒకమాఁడ నాథ ర్త నొకమారు నినుబూజ
సలుపుచుండగ లేదె జలజనేత్రి
గీ. సర్వకారణుడవు మహేశ్వరుడవౌట
నిన్ను దలచితిగాని నాకెన్నరాని
జన్మముఁ గూర్తువనుచు స్వప్నముననైన
దలపనైతిని కృష్ణ యాదవమ్ృగేంద్ర.

దేవా! యదుకుల కమలాకరతరణి! నావిచారమున కేమికాని పూజ్యులైన నామామగారు కుమారుని దుర్వ్యసంగమునకు సహింపక.

చం. సుతునిదలంచి పెల్లడరు శోకముచే గనుదోయి నశ్రుసంతతిదొరఁగంగ జేయు ఘనతాపముచేతను వేడియూర్పు, మారుతముల వెల్వరించును పరుల్ కనుపించినమోమువాంచు బల్వెతలమునింగి హారమును వీసమునుం గొనకుండె నక్కటా.

ఏమిసేయుదును. నేనెంత ధైర్యమును జెప్పినను కుమారునిదుర్వ్యవసాయమును దలంచి నిద్రాహారంబుల విసర్జించి అకారణరోగమును దెచ్చికొని ప్రాణములవిడువ నున్నవాడు. ఆయన దుఃఖముజూచి నేనెట్లు సహింతును.

[వాసుదేవమూర్తి ప్రవేశించును.]

వాసు—అమ్మా! శాంతా! ఏమిచేయుచున్నావు.

శాంత—స్వామి! శేయుట కేమున్నది. వంటయైనది తమకొరకే వేచియుంటిని.

వాసు—తల్లీ! నాకిన్ను మెతుకునోటికిబోవ్రసమ్మా.

ఉ. వేళకునన్నమున్ దినగ వేశ్యనుబీడి సుతుండురాడు పో
జాలదునోటికన్నము వి సంబగుబుత్రుని వాడులేమి నే
లీలసహింతునమ్మరో చలింపకు స్వాంతమునాసతిక్రియన్
గాలముపూడదాయె నిటు గష్టములన్ దపియింపగ లైడిన్.

శాంత—మహాత్మా! మేరుసమానధీరులైన మీరేయిట్లు దుఃఖించు చున్న నల్పహృదయురాలనైన నాగతియేమగుచు. కావున సైరింపుడు.

వాసు—అమ్మాయి! శాంత! నేనెట్లు సైరింతునమ్మా.

సీ. ఉరతరభక్తిసూ ॥ ర్యోపాసనము జేసి
సూరదాసనుయశ ॥ స్సునువహించి
శిష్యకోటికిఁ విద్య ॥ జెప్పిపుట్టుగ
నపరవాశియటంచు ॥ ఖ్యాతినహసి
ఘనమనుగుణర ॥ త్నాకరుఁడుబల్వు
నాగరీండని యెను ॥ మహిమనెలసి
విలయమాదేవేశ ॥ నిగమస్వరంబులు
నెలయబహ్మాను తాండ ॥ వింపజేసి

గీ. అట్టినాపుత్రు సిపు ॥ ట్టియాటనెలం
జేశపాహ్యధర్మంబుల ॥ జెరచియిట్లు
కారడమ్యేను నాని ॥ ద్యజించి నేను
భోజనంబెట్లు సేతును ॥ పుత్త్రిలలక.

శాంత—అయ్యా! ఇదియంతయు మనపురాకృతకర్మఫలముకాని వేరొండుకాదు. ఈశ్వరుని విలాసలకి చ్చెరువు పడవలసిన లేదు. సుఖముకలిగినపుడెట్లు లానందించితిమో కష్టముకలిగినప్పుడు గూడ దుఃఖపడవలసినదే! దైవనిర్ణయము నెవ్వరుమాన్పగలరు. సుఖములకు గర్తలమై కష్టములకు మేము కర్తలముకామనవచ్చునా. జన్మమెత్తుటయే మహాపాపమనుభవించుటకుగదా. కావున ననుభవింపుచుంటిమి. యిందులకు వగవరాదు. ఆనందమునకు దోసిలియొగ్గి ఆపదలకు మావల్లకాదన జెల్లునా! అట్లనిన నూనునా.

వాసు—అమ్మా! సుగుణరత్నాకరీ! నీగుణంబులు మిక్కిలి సంస్తవనీయం
బులమ్మా! నీప్రబోధమువలన నాయజ్ఞానము పటాపంచలైన
దికాని పుత్రమోహము తీరకున్నది. మోహ సముద్రము
నన్ను ముంచివేయుచున్నది.

గీ. స్వయముగా జెప్పినాడ వీ రాజన్యుచేత
బుద్ధిచెప్పించితివి గాని వీ పుత్రునకును
జ్ఞానమింక చెరావు వే వీ శ్యసతియాత్మ
మహిమమెట్టిదో తెలిసిన వీ మదిదలపుము.

శాంత—మహాత్మా! నావిషయమై మీరింత చింతాసాగరమ్మున
మునుంగరాదు.

ప. నరునాథ స్త్రీ సమాదరింప బడక వీ తాపార్థలోమున్ గ్రే
దనఘా! పూజ్యులమీమనోవ్యధకు సుంతైనన్ మనక్ దల్పకుం
చును నేపాక్కడ కార్తికనాంత యునస్సల్ వీ మెట్టిపాలయ్యె గా
వునదానికి చేష్టగావలయునా వీ పుణ్యాత్మనా కేటికిన్.

వాసు— అమ్మా! నీయుమహాపతివ్రతవు. నీమనోధైర్యంబునిన్ను బూ
ర్తిగవిడచి చింతామణిలోలుండై సర్వయునీ ధనముల దగులబెట్టి
నను నీనాథుండయెడ నాగ్రహములనంతైన గనబరుపక రోక్క
పరుషవాక్యములైన నాడక మహాసాధ్వి వనిపించు కొంటివి.
ఆహా ఏష్ట! సుగుణంబు లెంతగ్గ ఘాపాత్రమో! వేనేక్కజన్మ
ములెత్తినను నీయట్టి గుణముశివి గోడలుగా గాంచజాలను.
నాకులంబు మున్నెట్టినోము నోచినదో కాని నీవు మెట్టుటచే
మిగుల బవిత్రమయ్యెను. ఓ సాధ్వీరత్నమా! నీవంటి పతివ్ర
తాతిలకము చేతనేకదా యీధాత్రి పవిత్రమైనది.

శాంత—మహానుభావ! మీరు నన్ను స్తుతింపవలదు. నావంటి నిర్భా
గ్యురాలీ భూమిలో లేదు. క్షేమందురేని,

గీ. ఎన్న జేదంపతులమైతిమి కన్నులార
గాంచియోర్వక విడదీసి శోకజలధి
ముంచితినో గాని యాపాప సంచయంబు
నన్ను నిప్పుడు వేధించు చున్నదనఘా.

వాసు—అదిగో కుమారుడు వచ్చుచున్నట్లున్నది.

బిల్వ—(ప్రవేశించును)

వాసు—నాయనా! కుమార!

ఉ. వేళకు రావు భుక్తికి వివేకము సుంతయులేదు యేమి కా
ర్యాలు ఘటస్థమయ్యెగాదు కా! నిజకర్మలుమాని శిష్య పా
లాలకు సున్నబట్టితివి డింబముగా జరియింతు వీవు నా
పాలికి మారికుండవయి వంశపుగీర్తిని మాపబుట్టితే.

బిల్వ—తండ్రీ! మీరు నన్ను నిందించిన నేను సహించువాడనుగాను.
నేనిదిగో భయమువిడచి చెప్పుచున్నాను.

ఉ. నామదికింపుగాల్పెడు న నంతగుణార్ణవమైన వేశ్య చిం
తామణికొక్క సౌధమును దద్దయుగట్టుచునుంటి నందుకై
యీమొయినాలసించి నదె మని నిందయొనర్పరాదు నా
కైమిము పేచియుంచుమని యాంటినె భుక్తినొనర్పకుండగా.

కాపురస పిన్నను సి కోడలును ముందుగ భోజనము సేయుడు. తరువాత
నేనువచ్చి భోజనముసేసి పోవుచుందును.

వాసు—అన్నన్నా! ఎంతటి కర్మిష్ఠునితంత్రుడవు. యెట్టి సకల కళా
నిధానుడవు. యెటువంటి విజ్ఞానచంద్రుడవు. యెంతలో నిట్లు
సిగ్గువిడచినవాడవుగ మారిపోతివిరా!

సీ. అఖిలశాస్త్రార్థర హస్యంబులేయేటి
పాలుచేసితివితా పాడుగట్ట

వేదాంతశాస్త్ర వి । వేకంబు సేయుగ్ని
మండజెట్టితివిరా । దుండగీడ
అధిక పాపంబు వే । శ్యాభోగమును సూక్తి
నెందుబూడ్చితివిరా । మందబుద్ధి
నిత్యకర్మాసక్తి ని । ర్మూలముగ జేసి
వేశ్యగూడితివె । వివేకహీన
గీ. అకట తమమానముల వేల । కమ్ముకొనుచు
బ్రతుకు తుచ్ఛపువేశ్యల । పంచ జేరి
యెల్లవారలు కతికిన । యెంగిలికిని
మురిసి చెయిసాపన్యాయమే । మూఢచిత్త.

బిల్వ—జనకా! నీకావిషయమున నిసుమంతయు దెలియదు.

సీ. సర్వశాస్త్రార్థ సం । చయసారమెల్ల చిం
తామణి యధరామృ । తంబె సుమ్ము
వేదాంతశాస్త్రముల్ । విశదీకరించు బ్ర
హ్మాంబె చింతామణి । యనుభవంబు
అఘవిదూరంబయి । యానందకరమగు
చింతామణీ సమా । శ్లేషసుఖము
సర్వసత్కర్మల । సత్ఫలంబల్ల చిం
తామణీ ముఖచంద్ర । దర్శనంబు
గీ. ప్రతిఫలంబును గోరక । పరులకెల్ల
రాజతానందబ్రహ్మ సా । మ్రాజ్యసుఖము
నొసగి ప్రత్యక్షవైకుంఠ । ముచితరీతి
జూపుచింతామణియొకా । క ప్రాపుకలదె.

వాసు—(చెవులు మూసికొని) శివశివా! అక్కటా! కుమార! స్వకులగౌరవకానసకుశారగ్ని తెలివి క్రియకిట్లు పరిణమించినదా!

ఉ. నిందితమంచు నెంచవు మ । నీషులకున్ గడు గర్హ్యమంచు లో
కం దలపోయ వెంతయు ధ । నంబు నొకున్ దమమాన మమ్ముకొం
చుం దమిజూపి యోగ్యులను । గుంతల జేసెడు నాటకత్తెయన్
బాదుల గుంట బొర్లుటయె । బ్రహ్మమటంచు వచించె దేలరా.

బిల్వ—జనకా! వేశ్యాసుఖానభిజ్ఞ! నీ విటువంటి మాటలు నామ్రోల నెన్నడు బలుకకుము.

చం. ఇకనొకనారి యీపలుకు । నెత్తితివేని భుజించిపోవ నిం
టికి వెలిగాదు నన్ నక । టెందము వీడ్రిలి కృశింతువీవు నా
సుకము నెరుంగ రాకు మతి । సూక్తులమానుము వేయి చెప్పినన్
సకలసుఖానుభూతిని నొ । సంగెడు వేశ్యను మాన నమ్మిమీ.

వాసు—నాయనా! అటులే నోరుమూసికొని పడియుండెదను కాని నాచొక్కపుమాటనైన నాలించుము.

చ. [illegible] బడిన । యుంబడినాడవు శాంతసాధ్వి నా
మెను కడకంటనైన గను । మీ యెపుడైనను లేకయున్న నా
వనజదళాక్షి యశుద్ధిప్రల [illegible] వారిగిగార్చిన [illegible]ముల్
[illegible]యును వేల్లితో బ్రియము । [illegible]నను జేతుల బూది సేయుమీ.

బిల్వ—నాభార్యను చూచుటకేమిలే బంగారు తామరతూండ్లననుభవించు రాజహంస [illegible] దినుటకు సిద్ధపడునా! అజ్ఞానదశలో నేమి జరిగెనదో యిప్పుడికి నాటాట్టల [illegible]ము నాకు బనికిరాదు కాని నిన్ను నమస్కారము సేయుటకుమాత్రము నభ్యంతరము లేదు.

శాంత—ప్రాణేశ్వరా! స్నానము సేయుటకు నుష్ణోదకమును సిద్ధపరచితిని.

బిల్వ—నిప్రనాకు నుష్ణోదకమిప్పుడు నక్కఱలేదు. నీవు నన్ను మిక్కిలి రక్ష సేయుచున్నావు. నీవు మహాపతివ్రతవని మామగారు నిన్ను

బాగడుచున్నాడు. భర్తను రవ్వలపాలుసేయుటయేనా నీసాధ్వీత్వమునకు మూలము.

శాంత—జీవితేశ్వరా! స్వప్నముననైన మిమ్ము రవ్వజేసి యెరుగను దైవసాక్షి. నమ్ముడు నామాట.

బిల్వ—ఏమి! ఆచింతామణిని నీవు తిట్టలేదా?

శాంత—ఎప్పుడు నిందింపలేదు.

బిల్వ—సరేకానిమ్ము (నిష్క్రమించును)

శాంత—(నిష్క్రమించును)

వాసు—అన్నన్నా! ఎంతదుర్గతి ఘటిల్లినది. దైవమా ఆమె తూటికూరవంటిదట. చింతామణి స్వర్ణకమలమువంటిదట. ఆహా దానియందెంత మోహాంధుండై పలవరించుచున్నాడో! యికవీనిబుద్ధిమరల్ప బ్రహ్మాదులకైన వశముకాదు. అట్టిమహాపతివ్రతయైన తనభార్య విషయమై ఆవిధంబుగ బలికిన మహానుభావుండు నన్నుమాత్రము తనచేతులతో నింత బూడిద జేయునా, యుత్తరక్రియల జరుపునా. యీవిధమైన పుత్రునిగూర్చిన చింతాజ్వరంబుచేతనేను ప్రాణముల విడుచుట సత్యము. యింతకును భగవంతుని నిర్ణయమెట్లున్నదో అట్లు జరుగును. యికనోరెత్తిన లాభములేదు.

(నిష్క్రమించును)





బిల్వమంగళ

అను

చింతామణినాటకము.

తృతీయాంకము

[1 వ రంగము:—చింతామణిభవనము.]

చింతామణి—(ప్రవేశించుచు) అన్నన్నా! ఎట్టి యుత్కృష్టమైనప్రవర్తనతో సంచరించుచున్నను వేశ్యకులమున బుట్టిన స్త్రీకి అపకీర్తియే సంభవించును కదా! నేనేమి సేయుదును.

చం. ధనమును హార్మ్యసౌఖ్యము నిధానములాభరణాదికోరలే
దనిబ్రతిమాలుచుండినను ప్రాణసమానులకోరు కొందురే
యనుచును సౌధమొక్కటిను మహావిభవంబుగ గట్టియిచ్చె నా
వెనుకన ప్రాకటసత్యశము వేశ్యవిధానబుద్ధి దోచునంచిలన్.

నేనేమిసేయుదును. మహాత్మా! మాకుగలిగిన విభవమే చాలును. మాకు మేడవలదని నేనును నాతల్లియు నెంతబ్రతిమాలినను వినక బిల్వమంగళ మహాశయుడు అమితద్రవ్యము వ్యయముచేసి యొక సౌధము నిర్మించి యిచ్చినాడు. అందువలన నీయూరివారెల్లరును బిల్వమంగళుని చింతామణి కీర్తిలేకయే ధనహరముచేసినదని యనుకొనుచున్నవారట. ఇంతకును కాముకవృత్తిలో దిగినవానికి దురభ్యాసము లలవడుట కభ్యంతరములేదు.

సీ. కాంతలభించిన గనక సౌధముగోరు
మేడరానుఖ్యాల మెలగగోరు

బంగారుటుయ్యాల ౹ ప్రోత్తింప మద్యంబు
    మద్యమబ్బిన మాంస ౹ మమతయొదవు
నిన్నిట్ చేధన ౹ మెల్ల క్షీణించును
    ధనార్థమై దొంగ ౹ తనము పొడము
దొంగిరైక్రమముగ ౹ గోపిళ్ళలో జేరు
    గోపిశిక్షకై ౹ గారకుజిక్కు
జిక్కి చెరసాలలో ౹ సుర్కుచేసినట్టి
సుఖకృతములకు మితిలేక ౹ దుఃఖపడును
గాన వేశ్యలభోగింపు ౹ కలలనైన
దలపరాదను బుధులవా ౹ క్కులుధృవంబు.

నేనుకోరకున్నను నామనోహరుండు తనంతటతానే నాయందలి వ్యామోహముంజేసి తన సర్వధనంబులను హరింపజేసికొన్నవాడు. అట్లైనను అపకీర్తి నాకేవచ్చినది. సంసారమహాంభోధిలో నొక్కయమృతబిందువునోల్కి వారస్త్రీకులంబున సువంశసంభవులుగాంతుము యోగ్యులైరంగ్రి ప్రవర్తించిననేమిలాభము? అదిగో! నప్పుడే బిల్వమంగళుండు భోజనముజేసికొని ఇక్కడకేదో వైకుంఠము చెడిపోవుచున్నదని వచ్చుచున్నవాడు. సరేకానిమ్ము. వచ్చినపిదప గొంచెమునీతిజెప్పి చూచెదను.

బిల్వ—(ప్రవేశించి) చింతామణీ! యేముచేయుచుంటివి?

చింతా—మహాత్మా! ఇప్పుడేకదావిూరుపోయినది. మాటనేనద్బితిగే! భోజనమైనదా?

బిల్వ—ఆ! భోజనముకాకేమి. నేనునిన్ను విడచిపోయి చాలసేపైనది కదా!

చింతా—ఓహో! ఎంతాశ్చర్యము! ఒకగడియయైన కాలేదే! అట్లనెదరేమి?

బిల్వ—మనోహరీ! ఒకగడియయే కాదు వత్సరమైనదని తలచుచున్నాను. ఏమందువేని.

చ. కలికిరొ నిన్ను బాయుత్రుటి కాలమె యేడుగ దోచునాకు వి
హ్వాలమతినై ప్రపంచమిసుమంతయు దోపక వెఱ్ఱియెత్తి న
ట్టాల జరియింతుమారుని కఠోరశరాగ్నికి మ్రగ్గిపోదు ని
కలకలనెమ్మొగంబె యెట గాంచిన దోచును సుమ్ము నెచ్చెలీ.

చింతా—మహాత్మా! మీకునే జెప్పదగ్గదాననుకాను కానీ

సీ. ప్రియురాండ్రపైసిట్టి ప్రేమయుండగ వచ్చు
గాని యున్మాదంబు గూడదగునె
భూమి సర్వమ్ము చింతామణియే యని
తలతువే యింటగాంతమ్మ లేదె
వ్యామోహమందవే బాలవేశలికనైన
సిరియెల్ల యేమయ్యె నీతిశాలి
పరమేశ్వరుని నిమించు భగవంతుడగు తండ్రి
సేవ గడియయైన జేయరావె

గీ. వేశ్యచింతామణిని గూడి విభవమెల్ల
గోలుపోయెను జనకుని కొల్లలిమ్ముఖ
విలువనోర్సెను విల్వమంగళుడట చు
దెసలనిండిన యపకీర్తి వాసగమీకు.

బిల్వ— ఓసీ! శైలా! నివాపలుగాక లోకులమాట పాటిసేయకుము.

సీ. చింతామణీముఖ శీతాంశుబింబంబు
బిల్వమంగళుని సంప్రీతిసేయు
బిల్వమంగళ ముఖ విధుమండలంబు చిం
తామణీనయనంబు దన్పుచుండు

నీప్రియాశాధర ॥ నిర్యాతసీధుర
సంబెనాకికజీవ ॥ నంబుసుమ్ము
మామకాధరసుధా ॥ మాధుర్యమహిమంబు
నీకుజీవనదమై ॥ నెగడుసుమ్ము

గీ. పలుగులోకులుమాటలో ॥ బనియు లేల
నీకు నేనునునాకును ॥ నీవుసతము
సచ్చిదానందసామ్రాజ్య ॥ సౌఖ్యాదముల
మునుగుచు వెలయుగ లోకము ॥ లనగ నెంత.

కావున నీకు నేనును నాకునీవును కలుగ నీచతుర్దశభువనముల తోడను యీజనాపవాదములతోడను యీధర్మాధర్మ వివేకములతోడను బనిలేదు. మనమే పరబ్రహ్మాలము. మనమే ఆనందస్వరూపులము. మనమే జగత్కర్తలము. మనకిక నెందును గొదువ లేదు. కావున నీవందులకై కుందకుము.

చింతా—(తనలో) ఆహా! నాప్రియునకు నామీద నెంత వ్యామోహభక్తులుకల్వా! (ప్రకాశముగ) మహాత్మా! మీతండ్రిగారి శరీరావస్థ బాగుగ లేదని వింటిని. ఇప్పుడారోగ్య దశయందున్నవారా?

బిల్వ—మనోహరీ! అదిబాగుపడు రోగముకాదు. నిరంతరము నిన్ను విడువక భార్యను విడచితిననియు నింటికి భోజనమునకైన సరిగవచ్చుట లేదనియు బెంగపెట్టుకొని చింతాజ్వరముచే పీడింపబడుచున్నాడు. అట్టిదాని కేదియు నౌషధము లేదు. ఇకనాయన జీవితాశ లేదు.

చింత—కటకటా! ఎంతమాట వినుచుంటిని!

మ. ననుచేపట్టుటచేతనే కదా! మహా ॥ నంద్రైకసంధానము, నీ
జనకున్ దుఃఖమహాబ్ధిముంచితివి! నీ ॥ సాధ్వీన్ మహాశోకవ

హీనిమ్రిగ్గంగనొనర్చు నాడవుబలే నీకే చర్యవింతయ్యెనో
యనఘా! తండ్రికి సేమమారసి కృపే పాయత్తుండవైరమ్మికన్.

బిల్వ—ప్రియురాల! అబలలతి భీరువులనెడుమాట నేడు నీపట్ల సార్థకమైనది. ఏదోకొంచెము విచారముతో నున్నంతమాత్రాన నీకింత భయమేల. ఆచిరకాలజ్వరము క్రమముగ దానియంతటనదె దిగజారును. ఇంతకును ఆయువుకలిగినపుడు జ్వరములు చంపజాలవు. చావదలచిన వానికి నెన్నిమందులు ప్రయోగించినను నిష్ఫలములే కావున మనప్రయత్నముతో బనిలేదు. అయ్యది ఈశ్వరనిర్ణయ ప్రకారము జరుగుచుండును. నీవు చింతిల్లుచు నాకు లేనిచింత దెచ్చిపెట్టకుము.

శ్రీహరి—(ప్రవేశించి) అయ్యా! మీతండ్రిగారికి ప్రాణముమీదికి వచ్చినదనియు మిమ్ములరమ్మనియు నొక మనిషివచ్చి ద్వారమువద్ద వేచియున్నవాడు.

బిల్వ—ఓహో! నీపుత్రికకు సాయమునీవుకూడ వచ్చితివా! నేను మీయింట లేనని చెప్పుము.

శ్రీహరి—(తనలో) అక్కటా! యీమాట నాహృదయమునకే బల్లెపుబోటైనది తక్కినవా రేమనుకొందురో కదా యీకల్లమాటనేనెట్లు చెప్పగలను. వేశ్యాకులమున బుట్టియు ధనమునకాశించి కాని ప్రాణహాని యగునని కాని యెన్నడనృతమాడలేదు. అయిననెట్లో పాముచావకుండ బడితివిరుగకుండ జెప్పెదను.

(నిష్క్రమించును)

చింత—స్వామి! నామాటవిని విని యొక్కసారి చూచిరండు.

బిల్వ—ఓసి వెర్రిదానా! నీవు చీకటికు జేవగల్పించెదవా. నేను కాదు బ్రహ్మాండ నాయకుడు చూచినను నాతండ్రిని బ్రతికింపలేడు. కావున నెందులకిప్పుడు వ్యర్థముగ బోవలయును.

శ్రీహరి—(మరల ప్రవేశించి) అయ్యా! మీతండ్రిగారికి స్మారకము తప్పినదట. నట భూశయనమును జేయుటకైన నెవ్వరును లేకున్నవారట. మీరురాక తప్పదట.

బిల్వ—ఛీ, ఛీ, ఏమది. ఆ దేవనిగా జెప్పవచ్చితివి. మీ యింటలేడని చెప్పలేదో.

శ్రీహరి—నేనట్లు చెప్పినను మీమాటలాలేనకుడు వినుచు నేయున్నాడు. నన్ను గద్దించిరాకతప్పదని నిష్కర్షగ జెప్పుచున్నాడు.

బిల్వ—అట్లైన గామశాస్త్రినిబంపుము.

శ్రీహరి—కామశాస్త్రిగారు తనసోదరుకి జబ్బుచేసినదని గ్రామాంతరమునకు బోయియున్నారు.

బిల్వ—ఓహో! అన్నిటికిన్ని చెప్పుచుంటివే! నేనాసమయమునకు వచ్చుదనని చెప్పినావినంపివేయుము.

శ్రీహరి—(తనలో) మధ్యనాకు మంత్రిసానిగండమునరె దటస్థించినది (నిష్క్రమించుచు)

చింతా—ఆర్యా! ఏమిమీ మమత యేమి. యీవ్యామోహము యేమి. యీకుర్చ్రిమ మీబుద్ధిని గొంచెము త్రిప్పుడు. కొంచెము పరాపనాదమునకైన మాహింపుడు వివేకదృష్టితో జూడుడు. కలదనుకొనినకలదు. లేదనుకొనిన లేదు. యీజగము నీయు మాంత్రము మయము. సర్వముమిథ్య. కనపడునది నశ్వరము. కనులకగోచరమై మాయనుదాటిన మనసునకు గనుపించునది. శాశ్వతము పితృఋణమును దీర్చికొనుట మీకువిధికృతము కావున దయచేయుడు. దయయుంచుడు. నామాటనాలింపుడు.

బిల్వ—చింతామణీ! నీవా నాకునీతులు చెప్పునది! అన్నమయ కోశము వలన అన్నమయకోశముపుట్టినది. చైతన్యమువలన చైతన్యము జనించినది. సర్వోపాదులయ్యాదునను భగవంతుడు ఆత్మరూపే

ణా వర్తించుచున్నవాడు. యిందుతండ్రియెవ్వడు. కొడుకెవ్వడు వారిరువురకు భేదమేమి. పాంచభౌతికమైన శరీరభేదముకాని ఆత్మయొక్కటియే. ఆయాత్మయీశరీరమునువిడచిపోవనాయుపాధి కేవలముకాష్టప్రాయముకదా' యిందుశరీరమునకు శరీరముపుత్రుడైనవాడా' ఆత్మకు ఆత్మపుత్రుడైనాడా! యిదియేమివెర్రి. వాడు తండ్రివీడుకొడుకు అని తలంచుట వట్టివ్యామోహము. దుర్భ్రమ. తేజస్సు తేజస్సులోకలసినది. మన్ను మన్నులోకలసినది. తుదకేమియు [illegible]. పితృసుత సతీత్యాది మోహపాశమే సర్వజగమును బాధించుచున్నవి. ఆశరీరమును నడిపించినది ఆత్మయే. యీశరీరమును నడిపించినది ఆత్మయే. ఆత్మకు ఆత్మతండ్రియగునా పుత్రుడగునా సర్వము మిథ్యయే. యీవ్యర్థకర్మల [illegible] బని [illegible] వ్యామోహము విడజాలరు. కాబట్టి సర్వథా మేనిలో బ్రాణవాయువులున్నంతవరకు [illegible] నానందించుటచే స్వర్గము. ఆనందోబ్రహ్మేతివ్యజానాత్ అని చెప్పియున్నది. [illegible] గించినదె బ్రహ్మానందము. అదియే భగవత్స్వరూపము. తక్కిన సావ్యామోహము దుర్భ్రమ [illegible] తి[illegible]కాని స ర్వపాపలయ దలి ఆత్మయు నొకటైయైనపుడు ని[illegible]బాధములై క్రీడాసిలచే నాయాత్మ యానందించినపుడు వేదాంతులకు [illegible] నిమిత్తముకొకుడ నాతండ్రి దేహములోని యాత్మయు నాయానందమువలన స్వర్గసుఖమనుభవించుచున్నదనవలయును. కాబట్టి

సీ. గాఢాం లతాశ్లేష [illegible] బాధ శైథిల్యము
గాని యు[illegible] టయె స్వ[illegible] ర్గమ్మునుమ్ము
వదనమండలకి [illegible] భవా బేప్రాసు
చూచుచుండుటయె నేత్ర [illegible] శోభనుమ్ము

శోణాధరామృత స్ఫూర్తిగ్రోలుటమాని
నలకమర్త్యత్వంబు బాదలీనటుల
కేళీవిలాసల నోలలాడుటమె బ్ర
హ్మానందమోక్షసామ్రాజ్యపదవి

గీ. ఆ తిరస్కారివేగ మా కల్లడదగునె
కొంటెట పిత్రాగమట తీర్చుకొనవలెనట
నహ్యారేసోరికైన యగా వసుధయందు
గ్రిశమునుగాల్చ నచ్చారె పిరకుసుగతి.

చింతా — మహాత్మా! ఈ చిత్రగాలము. మీరు నేను జెప్పెడుపాటిదాన నుకాను. రాఘవుడు లోకాపవాదకు పెద్దెనికి దాయలనియు సుతులచేతనుగాని పితరులకు గతులు కలుగవనియు పెద్దలు చెప్పగా వినియున్నాను. మీ తరుచు తక్కినమాట యొల్లన్నను చిరుదప్రియము ... పై చిరకాలము విశ్వాసముచేసినాను జనకుని చరమదశా సమయమున ... తనమాట మంచిదని చెట్లంటిని ... వాత దయచిత్తము.

శ్రీహరి — (ప్రవేశించి) అయ్యా! ఆనచ్చినవాడు నామాటలను విశ్వసించకనన్ను గొట్టుటకుగూడ సిద్ధపడినాడే కోపముతో వచ్చుచున్నాడు.

బిల్వా — ఓరీ ఆ ధూర్తుడు! రానిమ్ము నాముష్టిఘాతము చేదుదిము ... చెదరు.

నాయకుడు — (ప్రవేశించి) అయ్యా! బిల్వమంగళ నేనెన్ని వర్తమానముల నంపినను రాకపోతివి. యిటనీతండ్రికి ప్రాణముమీదికి వచ్చినది. నీకు గొంచెమైనను జ్ఞానము లేదా! మనుజుడవు కావా?

బిల్వా — ఓరీ! ఏమిరా పేలెదవు. నేను వచ్చెదనులే. పోపొమ్ము. నీకు నాగొడవయేల. పైపెచ్చు శ్రీహరినిగూడ గొట్టవచ్చితివట. పోపొమ్ము

నాయ——అట్లుకాదు. మీనాయనగారిని భూశయనము సేయవలెనట.

బిల్వ——ఏమి! మంచముమీదనున్న వేగ ప్రాణములు పోవాయేమి ?

నాయ——ఓహో ! ఏమయ్యా. నీచదువెల్ల చింతామణీఅగ్నిచే దగుల బెట్టితివా. మంచముమీద ప్రాణములు పోరాదనియెరుగవా.

బిల్వ——అట్లైన నాశిష్యులు ముకుందాదులులేరా.

నాయ——నీవేముహూర్తమున నీసానియింట నడుగువెట్టితివో అప్పుడే వారెల్ల మీయిల్లువిడచి పోయినారు. రారమ్మా.

బిల్వ——సరియెకాని,నీధూర్తత్వ మీ(శ్రీ)హరిపై నెందులకుజూపించితివి?

నాయ——(శ్రీ)హరియొక్క తైపైననుజూపరాలేదు. నీప్రతిక్షణమురాకున్ననున్నను నీతోబాట చింతామణిని (శ్రీ)హరినిగూడ రెక్కలువిరచికట్టి నెత్తినిబెట్టుకొని పోయెదను.

బిల్వ——(లోనలో) యీదుర్మార్గుడంతకును దగినవాడే (ప్రకాశము) సన్నన్ను బిలుపుమని మానాయనగారు నీతో జెప్పినా?

నాయ——నోటమాటరాక శ్లేష్మమెగదన్ని నిశ్వాసలవిడచు మీతండ్రి యెట్లుచెప్పునని తలంచితివి.

బిల్వ——అట్లైన నాయింటిలోని యాడుది చెప్పినాయేమి.

నాయ——ఆఆడుది నీకేమికావలయును.

బిల్వ——నాకేమయిననేమిలే అది చెప్పియుండెనోపుర.

నాయ——ఓహో! ఆమహాపతివ్రతా తిలకము, ఆసాధ్వీరత్నము ఆవివేకిని ద్రోకిని నీకు భార్యయనుటకుగూడ సిగ్గిని నున్నదిరా. అట్లు కాదుకాని వేశ్యాదాసుడైన యమంగళ బిల్వమంగళుడు ఆచింతామహాదేవికి మగడైన్నామెకు దలవంపులుసరియే. అప్రస్తుతప్రశంసనాకేల. వచ్చెదవా లేదా?

చింతా——మహాత్మా దయసేయుము. యీతడెవ్వడో మంచివాడు కనుక నే మీకు పక్తివచ్చునని మీకొరకు వచ్చినాడు.

బిల్వ—ఓయీ ! నన్నురమ్మని నీకెవ్వరు చెప్పినారో చెప్పుము.

నాయ—మరణమునకు సిద్ధముగనున్న నీతండ్రి చెంత జేరి యాతని పతివ్రత కన్నీరుమున్నీరుగా దుఃఖించుచుండ నాకుజాలిపొడమి రాజసేవకుడనగుటచే వచ్చితినికాని నన్నీకార్యమున కెవ్వరును బొట్టుపెట్టిపిలువలేదు.

బిల్వ—అట్లైన సిపాయిరూప్యములను గైకొనివ్యయముజేసి మాతండ్రికాలధర్మమునొందెనా కొందరినిబిలచి వారిచే నీశిధినుండి తీసుకొని వచ్చునట్లేర్పాటు చేయించుము. బహుమతిగూడ నిచ్చెదను.

నాయ—ఛీ ! ఛీ ! యేమిమాటలు.

గీ. తండ్రిచావనున్న తరి ¶ సాని పాదాల
జేరి శవమునెట్లెత్తె ¶ శ్రీఘ్రముగను
కొంపెటంచు బలుక ¶ మొండివాడవెనీవు
చమప్రసాధ్యలెల్ల ¶ సమసినోకో.

వచ్చెదవా లేదా కట్టితీసుకొని పోవలయునా.

చింతా—అయ్యా! దయచేయుము.

నాయ—(బిల్వమంగళుని చేయిపట్టుకొని లాగుకొనిపోవును.)

(అందరు నిష్క్రమింతురు.)

2 వ రంగము బిల్వమంగళునిగృహము.

[శయనించిన వాసుదేవునితో శాంతప్రవేశించును.]

శాంత—హా మహానుభావ! వాసుదేవమూర్తి!

చం. కడుపుఫలింపలేదనెడు ¶ కష్టముతోడుతగొన్నినాళ్ళు నా
యడుమయుదీరిపుత్రుడు ద ¶ యించగనే సతిపోయినందుకై
యడలుటగొన్నినాళ్లు సుతు ¶ డజ్ఞతవేశ్యను జేరియున్న యా
రడికిపుడోర్వలేక తమ ¶ ప్రాణములన్ ద్యజియింపనుంటివే.

అక్కటా అంతకంతకుస్మృతి దప్పుచున్నది ఏమిసేయుదు. నేవ రునాకు దిక్కెగుదురు. నానాథుండింటిపట్టున నున్నపుడందరు బంధువులే యెల్లరును స్నేహితులే జ్ఞానమువచ్చిన మగవారెల్ల శిష్యులే. నావల్ల భుండిల్లువిడచి యెప్పుడువారాంగనా గృహప్రవేశమయ్యెనో అదిమొదలొక్కరును గంటికిగనరారు. అక్కటా! ఓపౌరులార! ఓమహాత్ములార! నేనేమిపాపమును జేసితిని. నామామగారు కుమారవిశ్లేష భరంబునోర్వంజాలక ప్రాణములు గోలుపోవనున్నాడు. అయ్యలార! అమ్మలార! మీరెవ్వరైన నచ్చియీయాపత్సముద్ర మధ్యమున మునుకలు వేయుచున్న నన్నుద్ధరింపుడు. పూజ్యులైన మామామగారినోట గొంచెముతులసితీర్థమునైన బోయుడు. అయ్యో! నాకు జేతులురావుకదా! నేనెట్లు బోయుదును. అక్కటక్కటా! ఆపరశివావతారుండువాసుదేవమూర్తియని చెప్పంగొందురే. అట్టిమహానుభావునకు సర్వప్రాయశ్చిత్తము లేకపోయెనే. అయ్యయ్యో! ఏమినావెర్రి. పురముననుండియు గుమారుడు సమీపమున కేరానప్పుడు ప్రాయశ్చిత్తమెట్లుజరుగును. మామగారు! మామగారు! అక్కటా. కన్నులవిప్పక నామాటలజెవులనాలకించియు బ్రత్యుత్తరంబీయలేనని కాబోలునశ్రువుల గార్చుచున్నారు. హా సర్వేశ్వరా! హా శ్రీకృష్ణ! వాసుదేవ! హా కాకులేశ్వరస్వామి! నీపద భక్తుడైన యీవాసుదేవమూర్తిని బ్రోవలేవా. నానాథునిప్పుడైన రప్పింపలేవా! అయ్యోనామామగారియవస్థ నేనెట్లుచూచి సహింతును.

గీ. గురగురమంచు శ్లేష్మ మొగి గుత్తుకదట్టుచు శ్వాసలెల్ల మే
దురముగ వొప్పుచుండె గడు దోషముమంచముమీద బ్రాణముల్
దొరగిననంచు జెప్పెదరు లోకములో నిటువంటివేళ నే
వెరపునమామగారి బ్రదికి ప్రతిడింపగ నేర్తునేవిధా.

అదిగో నింతవరకును కదలేనియవస్థలోనుండి యిపుడుమెల్లగ గదలుచున్నారు మామగారు.

వాసు—(కన్నులవిప్పి) ఊ
శాంత—మీకుమారుడు వచ్చుచున్నాడట.
వాసు—ఏడీ! అమ్మా (తడవి) నేనుచావకుండ నాడెక్కడవచ్చునమ్మా.
బిల్వ—(ప్రవేశించి) ఏమిఎట్లున్నది.
శాంత—(లేచి) ఎట్లున్నదని చెప్పుదును. యిట్టిదురవస్థలోనున్నారు.
బిల్వ—(సమీపించి) నాన్నగారు ఏమియెట్లున్నది.
వాసు—నాయనా! వచ్చితివా! (చేతులసాచి తడవికన్నులసేరిదును.)
బిల్వ—మీకుప్రాణభయములేదు శోకింపకుము.
వాసు—హాం యింకానాకు భయములేదనియే చెప్పుచుంటివా! నిన్నాపాపులంజ రానిచ్చెనా?
బిల్వ—తండ్రీ! దానినిమాత్రము దూషింపకుము. కసిద్యున్ననన్నుదిట్టుము.
వాసు—ఎట్లుదూషింపకుందునోయి.

ఉ. కొంపకుజిచ్చు వెట్టినది ౹ గుంజుకుబోయెను సర్వసంపదల్
దెంపరియాచు గోడలిసి ౹ ఘెప్పరమైన విచారవార్థిలో
ముంపి యగాధ శోకపు స ౹ ముద్రముననన్ ననుగూలద్రోసెసి
యుంపుడుకత్తె దానినన ౹ నోర్వను నికిదియేమిచేతురా.

శాంత—(తనలో) ఓహో! నామామగారికి కుమారుని జూచినతరువాత వాగ్ధాటిహెచ్చుచున్నదే. ఇది అంత్యజ్ఞానమా! ఏమి చెప్పవమా.
బిల్వ—తండ్రీ! కాటికిగాళ్ళుసాచుచు నాబహిఃప్రాణమైన యాచింతామణిసేల నిందించెదవు. అందులకేనిన్నుజూచిన నాకిసహాయమెండు. నేనింటికిబలుమారు రాకుండుటకు నదేకారణము. ప్రాణములవిడువనున్న పాడవు పరమేశ్వరా యనుకొనరాదా.

వాసు—ఔను నాయనా. నేను పరమేశ్వరా యనుకొనుచు నిక్కడ జచ్చెదను. నీ వక్కడ జింతామణి యనుకొనుచు నక్కడ బడియుండుము. అయ్యో అయ్యో! మరల నాయాసమధికమగుచున్నది. యూపిరాడకున్నది. అయ్యో అబ్బా! నారాయణకృష్ణా!

బిల్వ—ఆయాసమధికమెట్లు కాకుండును. నిష్కారణము నిరపరాధినియైన చింతామణిని నిందించిన యూరక పోవుననుకొంటివా?

శాంత—హా మామగారు! ఎంత దుర్దశ ఘటిల్లినదండీ.

వాసు—అమ్మా! నేమనవకుము. మరల గొంచెము శాంతి కలుగుచున్నది.

బిల్వ—నాయనా! ఈమందు బుచ్చుకొనుము (గ్లాసు తీసిచ్చును.)

వాసు—బిడ్డా! ఈమం దేమిచేయును?

బిల్వ—బ్రతికించును.

వాసు—నాయనా! ఈఆయాసము లేకుండ ఒక్కతృటిలో చచ్చుటకు దగిన మందునిమ్మా.

బిల్వ—అందులకు నీవేపుచ్చుకొనుచున్నావు.

వాసు—ఏమిపుచ్చుకొన్నానురా?

బిల్వ—చింతామణీ దూషణాగరళము.

వాసు—అన్నన్నా! ఎంతటభిమానమురా. కొడుకా! కన్నతల్లి నిన్నుగని భూమిమీదబడవైచి తానుస్వర్గస్థురాలైనది మొదలు నిన్ను పెంచిపెద్దగజేసి విద్యాబుద్ధులజెప్పి బ్రహ్మాయుంతవానిని జేసిన తండ్రిని నాగిత్యాంతరములను కనుగొనుట కభిమానములేక పోయెనుగాని నీలంజను నేనొక్కమాటయనిన నభిమానమా. సరియే నీప్రారబ్ధమెట్లున్నదో అట్లుజరుగునుగాని నాకడసారి మాటవినుము. ఈసాధ్విని నీవు రత్నమునుబారవైచి గాజుముక్కనుచేకొన్నట్లు విడచి లంజనొకదానిని జేపట్టితివి. నీవింట

లేకున్నను నేనుబ్రతికియుంటినిగనుక కొంచెముధైర్యముతోను
న్నది. నేనుపరమపదించిన తరువాత నీవెనొంటివిడచి రాత్రు
లయందు వేశ్యయింటికిబోవకుము. పవలునీయిష్టము. ఇల్లువిడచి
పోతివేని భయపడి నిరాధారపు బ్రతుకుగదాయని విసిగిశాం
తైనదిగి ప్రాణహత్య జేసికొనును. నాకోరిక యిదియే.

బిల్వ—తండ్రీ! నీవెన్ని చెప్పినను ఆవేశ్యయింటికిమాత్రము పోవకమా
నను. ఎందులకీ చావుఅప్పగింతలు. రామరామ యనుకొనుము.

వాసుదేవ—అట్లైన నిదిగో చెప్పెదవినుము. నాముప్పుగడపినదీ శాం
త. నన్ను బుత్రునివలెరక్షించినది శాంత. నాకులమునకు వన్నె
దెచ్చినది శాంత. కావున నీవుతగులబెట్టిన ద్రవ్యముకాక నాచ
రస్థిరరూపకమైన యావదాస్తిని యీమెకువ్రాసియిచ్చితి. నీవె
నుదయతో జూచుచుండిన నీకెందునుగొదువలేదు. అమ్మా
యిశాంత! నీవీపత్రమును దీసికొనుము.

బిల్వ—మీరు మీద్రవ్యమును మీయిచ్చవచ్చినట్లు చేసికొనుడు. నా
కుగొదువలేదు. మీఛేయుంతఃకరణప్రవృత్తి. సకల్మషమని నేట
తో బూర్తిగ దెలిసికొంటిని.

వాసుదే—ఓరీమూఢుడా! నేనుపాపచిత్తుడనా! అగునుగాక. అమ్మా
యీశాంత! ఇటువచ్చి యీపత్రములను దీసికొనుము.

శాంత—మహాత్మా! నాప్రాణేశ్వరుడే నన్నాదరింపనపుడీధనముతో
నాకుబనేల. నేనును మిమ్ములనే యనుసరించి స్వర్గలోకయాత్ర
జేయుదును.

వాసు—తల్లీ! అటుతలంపకుము. వచ్చిపుచ్చుకొనుము. నీవే నాపు
త్రికవు.

శాంత—(పుచ్చుకొని) ప్రాణేశ్వర! నేను నీటిపాలైకొంటినని మీరాగ్ర
హింపవలదు.

చం. పతియుకదా సతీమణికి భవ్యసుఖంబులు సర్వసంపదల్
గతియనుగాన సర్వమును గైకొని నన్ను ననుగ్రహింపుడీ
పతివెగటైన నీధనపు బత్రముతో బనియేల గాల్పనా
హితవుగనీటి జేకొని యథేచ్ఛగ నన్నొకకంటజూడుడీ.

(పత్రములను మగనికొసంగుము.)

వాసు—అన్నన్నా! ఎంతపని జేసితివమ్మా. నీవింతయన్నమునకుగూడ గరవాటకు దగినపని జేసితివి. తల్లీ పోనిమ్ము. నీసౌజన్యతయే నిన్నురక్షింపగలదు. అక్కటా! అదిగో మరల నాయాసము మొదలుపెట్టినది. ఈ రాత్రి ప్రాణములు నిలువవు. హానారాయణ! హాకృష్ణా-కృష్ణ. నా-

శాంత—అక్కటా! మామగారికీసారి అమితముగ నాయాసమువచ్చినది. ఇక ప్రాణములు నిలువవు. అయ్యో నాథా! ఇంకనూ చూచెదవేమి! మంచముమీదనుండి క్రిందికి దింపుడు.

యిద్దరు—(క్రిందబరుండ బెట్టెదరు.)

బిల్వ—హాతండ్రీ! హాసత్కళాసారీణా!

ఉ. చిన్నతనాన నాజనని జీవముబాయగ లేదె తల్లివై
యన్నివిధాల బెంచినను నింతటివానిగ జేసినావు వి
ద్వన్నుత! యీయభాగ్య సుతు బాసిదివంబునకేగి నావెనన్
గన్నరుణంబు దీర్పగల నాధరజన్మములెన్ని యెత్తినన్.

హాజనకా! సకలలోకపూజ్య!

శాంత.—

చం. కొడుకు విమోహవృత్తిమున కున్ గడుగుందుచు గుళ్ళికుళ్ళి భీ
పుడమి జరింపరాద్ధనెడు భూవివేకముతోడ బ్రాణముల్
విడచితెనన్ను బుత్రివత స్నేహమునజూచి తల్లిలో
యడలకుమంచు బల్కెడు దయాపరసమూర్తి యికెవ్వరయ్యయో.

హా తండ్రీ! నాకిక గరవై పోతివా! అక్కటా! జనకుడన్న సామాన్యుడా.

బిల్వ—సీ. శిరసు జెందికొనుచు । రాజాలి జెంకుచుగను
వగ చేదపించెను । వాడు తండ్రి
వేళదాటినయెంత । దాళడాకలికని
యాతురగుంచెను । నతడె తండ్రి
ప్రతిదినమ్మునన్ । సుతుని శ్రేయమునకై
పలవించుచుండెను । వాడె తండ్రి
ముసుగు విచ్చుకొనిక । నేమొ పుట్టిమున్నెన
చడలిక స్పిరిదు । నతడె తండ్రి

గీ. తనదుప్రాణము కంటెను । తనయునరుని
ప్రాణములనెంచ్చుగా నెంచు । వాడె తండ్రి
అట్టితండ్రియె దివమున । కరిగినప్పు
డెందరున్నను నాజన్మ । హేయముకదా.

హా కుమార మయజీవి! హా సకలకళా పరిపూర్ణ! హా కృపారసశాలి.

శాంత—హా నాధ! విచారింపకుడు. మనకిక నెవ్వరును దిక్కు లేరుకదా! మనలో మనమే యోదార్చు కొనవలయును. మీవంటి ప్రాజ్ఞులే యిట్టిమహామాయా తంత్రమునకు నగిలి దుఃఖించుచున్న నల్ప మతిని నేనా మిమ్ము నోదార్చునది!

ఉ. సారము లేని సంసృతిని । జయ్యన బాసియు మర్త్యలోకమున్
జేరినవారికై యడల । జెల్లదు ప్రాణులకెల్లనై జమీ
ధారుణి నీల్గుటల్ మునులు । ధర్మజరాములు చక్రవర్తులున్
మీరినరాజ్యమున్ విడచి । మేదినిబాయరె చింతమానుడీ.

నాథా! దివ్యతేజంబులో వెలయుపథలుగి తించినది చూచితిరా యీ రాత్రియెంత భయంకరంబుగనున్నదో బహుళజలధర వ్యాప్తమై విద్యుల్లతాసహస్ర పూరితమై యనేకాళనిస్తనితభయమై యెట్లు మహావాత

జలధారాపూరితమై యొప్పుచున్నగా యీరాత్రివలెనే మనబ్రతుకులును దుఃఖపూరితములై యొప్పుచున్నవి.

బిల్వ—(లేచియాకసమునుజూచి తనలో) ఓహో యిట్టిభయంకరమైన రాత్రి చింతామణి యొక్క తెయుండలేక యెంతభయపడుచున్నదో కదా.

గీ. ప్రబలె గాఢాంధకారము । భయదముగను
మెరుపులురుము పిడుగులు । మింటనలమె
నిట్టివేళజింతామణి । యెట్టులడల
కుండునిపుడేల వచ్చెనా । గురునిచావు.

అయిననేమాయె. నేనిపుడేపోయి యాచింతామణిభయమును మాన్పదనుగాక (వెడలబోవును.)

శాంత—నాథా! ఎక్కడికిబోవుచున్నారు (చేయిపట్టుకొనును)

బిల్వ—ఓసీ! అట్లడుగవచ్చునా! కార్యభంగముకాదా.

శాంత—జీవితేశ్వరా! ఇట్టియర్థరాత్రిమున మీకుగార్యమేమివచ్చెను?

బిల్వ—ఏమీ! కార్యమేలేదా! ప్రాణరక్షణకార్యము.

శాంత—నాథా! చచ్చినతండ్రినింట విడచి యిప్పుడెవరి ప్రాణముల రక్షింపబోయెదరు.

బిల్వ—చచ్చినతండ్రి మరలవచ్చునా! బ్రతికియున్నవారి ప్రాణములనైన రక్షింపవలదా!

శాంత—ఔను. మిక్కిలి జాలిగుండెగలవారు కాని యిప్పుడుబ్రతికియున్నవారు, తమప్రాణరక్షణమును మిమ్ముగోరుచున్నవారెవరు.

బిల్వ—చింతామణి. యీగాలివానను జడిసి తనప్రాణరక్షణమును నన్నుగోరుచున్నది కావున దానికభయంబొసంగబోవుచున్నాను.

శాంత—మహాత్మా! చింతామణికిభయమేమి?

చం. వలపులకాని తండ్రిభువి బాసిదివంబున కేగెనంచు వి
హ్వలమతియయ్యె నక్కట! యిము బాయుటనీ నడిరేయిభీకరమై
కళవలమందిమిమ్ము వడిగా జనుదెండని యార్పుచున్నదో
తెలుపవె తండ్రిపీనుగ గతిన్ దలపోయవు ప్రాణనాయకా!

బిల్వ—ఓసీ! ఎంతనిర్దయురాలవే! మాయిరువురి యాత్మలునొక్కటియే కనుక దాని భయకారణము నాకే తెలిసినది సరియేకాని.

ఉ. ప్రాణముపోయి కాటిదరి భస్మముజెందగనున్న కట్టెకై
ప్రాణసమానురాలయిన భామకు భీతినిమాన్పకుండగా
నేనెటుసైచువాడ సుదతీ! ఘుటుచూచుము మింటబిడ్డులున్
మ్రానుపడంగనార్చెను నిరంతరమాసతి బ్రోవజెల్లదే.

కావున నేనిప్పుడేపోయి యాచింతామణి యాపిడుగులదండడికి గుండెలదలి చావకుండ నావక్షస్థలంబున హత్తికొని రక్షించెదను. నన్ను విడువుము.

శాంత—(తనలో) ఆమానవ గౌరవారణ్యకుఠారి. ఆసర్వ ధనాపహారి. ఆయువజనమానహారి. ఆపరమ పతివ్రతా దుఃఖకారి. నిజముగ దమకులముతో బాటు చచ్చిన లోకమే బాగుపడును గదా! అంతటి యదృష్టకార్యమేల జరుగును (ప్రకాశముగ) ప్రాణేశ్వరా! ఆచింతామణి కేమియు భయములేదు. ఏమందురా.

ఉ. వీరపతివ్రతామణుల పీడన నిస్రుతదుఃఖవాఃకణో
దారమహాగ్ని కీలలకు దగ్ధముగాక సజీవమైన యా
నారి విభీషణాశని నాదము చంపునటన్న వింతయా
సైరణసేయుమయ్య శవజాగ్రతమొక్కటె సేయనేర్తునే.

బిల్వ—ఓసీ యెంత సాహసురాలవే! ఆచింతామణి పతివ్రతల కన్నీటి బిందువుల నెడు నగ్నికణములకు మాడిపోలేదనియా నీయూహా. ఔనదిసహజమే. ఆచింతామణి మహాపతివ్రత కాకుండినగిదా అట్టులాపద పాలగుట. అందుచేతనే దానిని పతివ్రతయని నీవుతలంపవలయును.

శాంత—అది యోగ్యురాలో అయోగ్యురాలో యిప్పటిమీచర్యయే చెప్పుచున్నది. యింతకును మీరువలచిన స్త్రీవిషయమై మీరట్లు చెప్పుట సహజమే. అట్టివాడవు కనుకనే!

గీ. తండ్రిగారిశవము ♦ ధామంబునందుండ
పడవు గట్టికిపుడె ♦ భయమటంచు
ప్రేతరక్షణంబు ♦ బ్రియురాలిపై బెట్టి
పోవ నెంచగలవె ♦ పుణ్యపురుష.

బిల్వ—శాంతా! ఆచింతామణి యెంత యోగ్యురాలు కాకున్న నేనిట్టి సమయమున బోవ సాహసింతునా! ఇందుచేనైన నీవుం దాసిగుణము మంచిదని తెలియవలెను.

శాంత—దాసి చెంత గుణముశూన్యమే కాని మీవంటి మహానుభావుల ను బానిసలగా జేసికొనుటకు దగిన మందుమాత్రము కలదు. ఏమందురా!

సీ. కళలుదాపులుజిమ్మ ♦ ఘనసారమునుబూసి
కొంకురుమోముల ♦ గోమరుమిగుల
గిల్లీలి వాసనలెల్ల ♦ మాయసుగంధ
తాంబూలములువేసి ♦ తారుసు మర
చింపిరికురులెల్ల ♦ జీరాడకుండంగ
మెరగుల నెలవాసి ♦ తిరుగుచుండు

సొబగువిడినమేను ॥ జూడకుండగ గుసుం
బాపాపడలదాల్తు ॥ పదములంట

గీ. పెక్కుమందిని వేశ్యలు ॥ వేళలందు
బిలచి రమియించుచును బ ॥ కీరులుగ జేయు
వారసతి గుణమెరుగని ॥ వారుకలరె
కుమ్మరావములో రత్న ॥ కుంభమున్నే.

బిల్వ.—శాంతా! నీవింకను చెడదారినే యున్నావు. గణికాకులమునకు గలిగియున్న నపవాదననుసరించి నీవట్లు పలుకుచున్నావు కాని చింతామణి యోగ్యత మంచిది.

శా. ఆచింతామణి దివ్యమంగళగుణ ॥ వ్యాహారలీలాకళా
రోచిష్ణుత్వము సన్నుతింపగ ఫణీం ॥ ద్రుండైన శక్యుండె! శాం
తా! చాంపేయసుగంధమాధురిమిళ ॥ ద్దంబుల్ గనన్ జాలునే
యాచాందాక్షిన కాసతీమణియె సా ॥ మ్యాంబ సమీ యాధరన్

శాంత.—అయ్యా! నేనాసాని వర్ణింపజాలను. ఈసమయమునమా తమ్ము మీరు నన్నంటగ నీశవరత్నముకై యునిచిపోరాదని ప్రార్థించుచున్నాను.

బిల్వ.—నీప్రార్థన లిచట జెల్లవు. నేనుపోవక తప్పదు.

శాంత.—జీవితేశ్వరా!

ఉ. ప్రీతిగ జన్నదాడెనను ॥ బెండ్లిని యై సుఖమందిదేని కో
భీతిని వాపువాడనని ॥ ప్రేయసిపై దయలేక యిట నన్
ప్రీతముపొంత నన్నునిచి ॥ వేమరు పోవదలంచినావె! గు
ర్జాతుల మించగల్గునను ॥ రాగమునా యెడ లేక పోయెనే.

కావున నీయర్థరాత్రంబున గాఢాంధకార సమయంబున, నీకూలంకష ప్రవాహకృష్ణానదీతరంగ సంకులంబుల నడుమ మీ ప్రయాణమును

మాని యుదయమున మీతండ్రిగారి ప్రేతమునకు నగ్నిసంస్కారాది విధులొనరించి, చింతామణియింటికి దయసేయుము. అపుడు నాపాటులు శ్రీకృష్ణపరమాత్మునకే యెఱుక.

బిల్వ—నీమాటలేమియు నాచెవులకెక్కవు. అదిగో కారుచీకటిలో తళ తళ మెరయు మెఱుపులును కొండల బగుల్చు బిడుగులును గాంచి చింతామణి యెంతయడలుచున్నదో ఆసంగతి దలచిన నాగుండెలిప్పుడే పగిలిపోవుచున్నవి. నేను పోయి నామనోహరినిజూచువరకు నాప్రాణములు నిలువజాలవు. నన్ను విడువుము. నేనుపోవలయును (చేయివదల్చుకొని లేచిపోవును.)

శాంతి.—ఆ, ఆ, ఆశ్చర్యమాశ్చర్యము పోవుటయేనా! నాథా! ఆహా అపుడే యావీధి దాటిపోయినారే. హా శంకరా! నన్నెంతులకు బుట్టించితివి!

చ. కలిగినవాఁడు యోగ్యుఁడు జ । గన్నుత విద్యలనేర్చినాఁడు
తాఁ గలరేఁడు వాఁడటంచుమును । మాఁనుచు రాజకుమారుఁ బిల్వమం
గళముకొసంగె నన్ను నెల । కాంతకుఁ జిక్కి నను ద్రోహించి యహో
కలఁచు దురాత్మ నాపిసను । గావలె యీయంచనటు చెఱఁగితే.

ఆహాహా భగవన్మాయ! ఎంతవిచిత్రముగనున్నదో యీశ్వర! గోపాల కృష్ణ! నీమాయదాట బ్రహ్మాదులకైన దరముకాదుకదా! జగన్మోహనాకారుండవై యీశ్వరునంతి వాని జితేంద్రియు వికాముకుని జేసి తుచ్ఛసుఖాభిలాషునిగ జేసిన వాడవిప్పుడు కొనినావు నాప్రాణేశ్వరుని సకలలోకాధారుని విష్ణుమూర్తి నొక్కవెలయాలి పొత్తునకై యింట దండ్రిగారి శవముపడియున్న సమయమున గాఢాంధకార బంధురంబైన నీయర్ధరాత్రమున పొంగి పొరలుచులలరోనున్న కృష్ణానదిని దాట బంపినావు. అక్కటా! యికనాబ్రతుకున కేమి నిర్ణయమును జేసితివి.

ఇక. నాకుజీవనములతో బనేమి! స్వామీ పరమేశ్వర! నాభర్తచే వి డువబడినాను. ఇంతవరకును మామగారు నన్ను బుత్రికాభావముతో గాంచిచినారు. ఇప్పుడాయనను గూడ స్వర్గమునకు గొంపోతివి. నా భర్తయు కనన్నొల్లుటకల్ల. నాకిక మరణమునుదయసేయుము.జగన్నాథా! అనాధనాధ! అదిమధ్యాంతరహిత! అశ్రితజనమందార! నీబిరుదమును నిలుపుకొనుము. నన్ను దుర్భాగ్యిచే దగులబెట్టుట న్యాయముకాదు. ఈ జీవకోటిలన్నియు నీయంశము లేకావా! నేను నీదాసురాలనుకానా! దేవా కటాక్షింపుము (ఆకసమునంకజూచి) అదిగో బహళతిమిరవ్యా ప్తమైన గగనమండలంబున విద్యున్మాలికా సహస్రములమధ్య భగ వంతుడెల్లకనుపడుచున్నాడో! మహాపురుష! ఏమియాజ్ఞనిచ్చుచున్నా వు. నన్ను రమ్మని చే యెత్తి పిలుచుచుంటివా! అల్లదే యా పురాణ పురుషుని సమీపమున యున్నవారు మామగారై నామామగారు వాసుదే వమూర్తిగారు నన్ను రమ్మని పిలుచుచున్నారు. మహాత్మా! నేనువచ్చు టకేమార్గమును జూపించుచున్నారు. ఏమీ! ఏమనుచున్నారు. ఈ కృష్ణతరంగిణిలో నాపవిత్రమైన దేహమును విసర్జించి రమ్మనుచున్నా రా. మహాప్రసాదము పూజ్యుడా వాసుదేవమూర్తి.

ఉ. నీకు నివాపవారిడ నేరకమూఢసుతుండు వేశ్యకాం
తాకుతుకమ్మున డ జ నినాడని చింతిలబోకుడయ్య నా
యీకనులందు నొల్కుజల మేభవదీయతృషన్ హరింపగా
జేకొనుమయ్య కొంత జల శేషమునాకొసగుంచ వేడెదన్.

మహాత్మా! నాకుగూడ దిలోదక వాసోదకము లిచ్చువాడు లేడు. కనుక కొంతజలము మాత్రము నాకొసగుంచుడు. మీరుమాత్రము నన్ను విడచి పోవలదు. తల్లీ కృష్ణవేణీతరంగిణీమణీ!

ఉ. నిపులాంబుపూరమున విస్తులపాపనయంబు నార్చుచున్
జప్పులు స్వర్గపుష్పఫలము లెందగ ధారుణిబుట్టినావున

స్నేవిధినైన దోడుకొని ౯ యీశ్వరుజేర్పవె కృష్ణవేణి! దే
వీ! విబుధార్చనీ యనుభ ౯ వింపగజాల దురంతదుఃఖమున్.

(నిష్క్రమించును.)



3 వ రంగము:—చింతామణి మందిరము.

[చింతామణి ప్రవేశించును.]

చింతా.—నామనోహరుండైన బిల్వమంగళుని జనకుడు మహారోగపీడి
తుండై యుత్క్రమదశ ననుభవించుచున్నాడట. అక్కటా! ఆయన
ఘనకోపిగుండురు కదా. ఆవిచారముచేత నేడు శ్రీకృష్ణజన్మదిన
మహోత్సవమును జూచుటకైన బోనలేదుకాని నాచిత్త
మూ నసుదేవకుమారుని దివ్యమంగళాకారముమీదనే సక్త
మైయున్నది. కృష్ణా! యాదవ వంశకమలాకర చంద్ర.

మ. అపరాహ్ణంబగునోగముంబొడమె నా ౯ ప్రాణేశునిన్‌గన్న జ్ఞా
నపరీతుండగు వాసుదేవునకు దా ౯ నంజేసినాయాత్మ సం
తపితంబై భవదీయదర్శన సము ౯ త్సాహంబు క్షీణించె నా
యపరాధంబు సహింపవేడెదను కృ ౯ ష్ణా! దేవకీనందనా!

స్వామీ! వాసుదేవ! సుపవిత్రమైన నామమును ధరించిన యావాసు
దేవ మహాశయున కారోగ్యము గలుగునట్లు చేయుము. ఆబిల్వమంగ
ళుండు చింతామణిని స్వీకరించుటచే గలిగిన చింతాజ్వరంబుచే దండి
పంచత్వంబు నొందినాడను నపకీర్తిని నాతలమీద బడకుండ జేయు
ము. నీకిదే పదివేల వందనంబులు.

శ్రీహరి.—(ప్రవేశించి) బిడ్డా! చింతామణీ! ఏమియింకనూ నిదురిం
పలేదా.

చింతా.—అమ్మా! ఏలనిద్దురపట్టును.

చ. అనఘుఁడు వాసుదేవునకు ◦ బ్రాణమువచ్చుచు బోవుచుండె నం
చనివిన నిద్రబట్టునె మ ◦ హాత్ముని కృష్ణుని జన్మయుత్సవం
బునకనిపిల్చితీవు మతి ◦ పోఁజనసేనె యవత్తువమ్మ! నా
మనసుచరించెనమ్మ యను ◦ మానము లేదు విపత్తుచేకురెన్.

శ్రీహరి — అమ్మాయి! యూరక విచారపడకుము వాసుదేవమూర్తిగారికారోగ్యము కలుగును. వేణుగోపాలస్వామి యుత్సవమునాఁడు విశేషములను జెప్పెద నాలకించి స్వస్థచిత్తవుకమ్ము.

చింతా — అమ్మా! భగవంతుని యుత్సవ విశేషములను జెప్పుము. ఆలకించెదను.

శ్రీహరి — తల్లీ! ఆవిశేష మేమని చెప్పుదు. నేనిజముగ వివరింపవలసినదే.

సీ. ఇంద్రనీలశిలామ ◦ యంబగు నెమ్మేన
గనకచేలంబు రాణ ◦ గట్టినారు
వదనమండలమున ◦ బట్టువర్థనముల
దీర్చికస్తురిబొట్టు ◦ దిద్దినారు
నవరత్నమయకాంచ ◦ నకిరీటము నొకండు
మౌళిభాగమునందు ◦ మర్చినారు
ముక్తామణీహార ◦ ములు పుష్పహారముల్
మించి వేడ్కఁబలంది ◦ రించినారు
అఖిలకళ్యాణగుణసేవా ◦ హ్వాళినెడల
జేరియుండెదరు నుష్టల ◦ పిదపరచి
గొల్లగాలకుడాయుట్టి ◦ కొట్టబోవ
నెల్లమనసంత మొకమొగి ◦ జల్లినారు.

బిడ్డా! ఆమహోత్సవము గన్నులారం జూడవలెనేకాని చెప్పఁగలవి కాదు. ఆసమయమున నా వేణుగోపాలస్వామివారిని జూచినవారి పాపములు హరింపక మానవు.

చింతా—ఔనమ్మా ఔను. చూచితీరవలసినదే యేమిసేయుదును. నా
కును భగవంతుని సేవయందాసక్తియే. నేనువచ్చినచో వలపు
లకాని తండ్రికి బ్రాణముమీదికి వచ్చియుండ దీని యుత్సవ
మేమని యమ్మలక్కలందరు నాడి పోసికొందురు, అందులకై
రాలేదు. ఆభగవంతునియెడ నాకున్నభక్తిఆస్వామియే యె
ఱుంగును.

సీ. ఏనోమునోచెనో । కౌసల్యాదేవికి
విష్ణుమూర్తిని బ్రస । వించెనమ్మ
ఆకృష్ణునికుమారు । డంచు బెంచియశోద
ముద్దాడ నేపుణ్య । మోకదమ్మ
కృష్ణుతో ననిశమ్ము । కేళిసల్పగ గొల్ల
పిల్ల లెవ్వ్రతము । సల్పిరొకదమ్మ
అఖిలేశుకృష్ణుని । యాలిగా నౌటకు రుక్మి
ణీకాంత సుకృతమే । మోకదమ్మ
గీ. సచ్చిదానందమూర్తి । కృష్ణపరమాత్మ
నాత్మబంధువుడని మోద । మందుటకును
బాండుపుత్త్రులు మున్నెట్టి । భవ్యతపము
చేసినారొకదమ్మ । వాసితలకొత్తి.

శ్రీహరి—అమ్మా! ఆవేదవేద్యుని కృష్ణునెవ్వరు సేవింపరు. నేడునకి
తరాయము వచ్చినది గనుక యొకసారి ఆమహాత్ముని మనసు
చేస్మరించుచు బాడుకొనుము.

ఇద్దరు—(అట్లు చదివింతురు)

శ్రీకృష్ణు—(ప్రవేశించి) నామహిమము లనంతంబులు. నామాయను
బ్రహ్మాదులైన దాటలేరు. నేను జ్ఞానస్వరూపుడనైనా నాజీవ
కోటులయందును త్రికాలములయందును ఆత్మరూపేణా ప్రి

కాశించుచుందును. ప్రతిజీవిచేతను క్షుద్బాధకొరకై యనేక
కార్యముల జేయించుచుందును కాని నామాయకు వశులై
యీమహాకార్యము నేను జేసితినని యహంభావముతో గొం
దరు సంచరింతురు. సర్వకారణుడనైన నాసంకల్పము లేక యీ
యల్పజ్ఞులా కార్య నిర్వహణమందు సమర్థులు; కొందరు సంప
న్నాంధులై నాస్మరణను మరతురు. నేనప్పుడు దారిద్ర్యమను
కాటుకను వారికన్నులకు వ్రాయుదును అప్పుడు జ్ఞానదృష్టికలి
గి పశ్చాత్తాపపడి నన్ను స్మరింతురు. నన్నునెరింగినవారికరచే
త వైకుంఠమును జూపెదను. బిల్వమంగళుడు చింతామణిలో
లుడౌటచే విచారముతో వాసుదేవుడును భర్తృనిరాదరణచే
శాంత కృష్ణానదిలోబడి చనిపోయినదని వ్యాజమే కాని వారికి
నేను వైకుంఠ సామ్రాజ్యము నొసంగినాను. ఈబిల్వమంగ
ళుని మనంబునింకను పరిశోధించి యతనికిని జింతామణికిని నా
సాయుజ్యమిచ్చెదను. ఇప్పుడీ చింతామణి సత్ప్రవర్తన కలదై
యుంటచే నీమెకు స్వప్నమందున బ్రత్యక్షమయ్యెదను. బిల్వ
మంగళుడు కాముకుడైనను.

శా. ఈచింతామణి రాధగాదలచు దా నీకృష్ణరూపంబుగా
మోహించెన్ సురతాదిభోగముల నేమోసచ్చిదానంద
ఛ్మచాతుర్యమటంచు నాత్మనవలోకించున్ గుణగ్రాహియై
రోచిష్ణుండగు బిల్వమంగళుబు ధీమంత్రిం దెప్పు సోహంబుగా.

కావున వీరిరువురు నాభక్తులగుటచే వారికి నాసాయుజ్యమిచ్చె
దనుగాక (నిష్క్రమించును)

చింతా—(ఆతురతతో లేచి) ఆ, ఆ, పోకుముకృష్ణా! పోకుము యెం
దుబోయెదవు.

గీ. ఆదిమధ్యాంతశూన్య ॥ దివ్యప్రకాశ
కృష్ణపరమాత్మ నన్నుద్ధ ॥ రింపుమయ్య
దర్శనంబిచ్చి నిసుధా ॥ ధారలొలుకు
బలుకు బలుకి కె వెడలుట ॥ భావ్యమగునె.

శ్రీహరి—(లేచి) అమ్మా! చింతామణీ! ఏలయిట్లు కలతపడి పరుగువి
డుచున్నావు. ఇప్పుడెవ్వరిటకు వచ్చియున్నారు?

చింతా—కృష్ణుడు కృష్ణుడు! అమ్మా! నీవుచూడలేదా!

శ్రీహరి—బిడ్డా! ఇచట కృష్ణుడేడే! నీవాయననుస్మరించుచుబండుకొని
యుంటచే గలవరించితివి, అంతియేకాని యిచట కృష్ణుడు లేడ
మ్మా. మనకి తటి భాగ్యము కలుగునా!

చింతా—కాదుకాదు. తప్పక కృష్ణుడే. నేను కనులార జూచియుంటి
ని, పోదిందువేమి! ఇంతె దో ఆ మహానుభావుడు డాగియున్న
వాడు(అటునిటుజూచును.)

శ్రీహ—వెర్రిపిల్లా! సిక్కముగ నీవు కృష్ణు మదుచి త్తముకలదానవగు
టచే నివతని జూచినట్లు స్వప్నము వచ్చినదికాని వేఱుకాదు.

చింతా—తల్లీ! నీవట్లనినచే నేమందును?

గీ. బర్హిపింఛ బు వక్షాళిపై ॥ బరగువాడు
సుందిరిపింఛపలచ్ఛాయ ॥ లీనువాడు
గాంగబల్లవగోపియు ॥ బలిశినల్ల
దాల్చినాకిటనొసగ న ॥ దర్శనంబు.

నేను ప్రత్యక్షముగా జూచితినే (కెలకుల వెతకుచు)

శ్రీహరి—ఔలా! నీభాగ్యము కనుపించిది. వారకాంతలవలె నతేకి
పురుషసంపర్కము లేక స్థిరత్రతివ్రతివలె గొక్కమహాభాగుని
చెట్టబట్టితివి గనుక నీకావేణుగోపాలస్వామి ప్రత్యక్షమైనాడు.

చింతా—అమ్మా! అట్టి సమయమున నేమని చెప్పుదునే

చం. పరవశమయ్యె మేను బుధ । పండితు గృష్ణుని దివ్యరూపసం
దరిశనమాటచే మిత్రుల । ధన్యతగాంచితినమ్మ ఈశ్వరున్
సిరులును భోగముల్ సుఖల । సిద్ధినిగూర్చున సర్వసంపదల్
బరులకు ధారవోసి యిదు । వల్లభుగొల్చితరింపగావలెన్..

శ్రీహరి—అమ్మాయి! నేనును నీయానతి శిరసావహించెదను ఏమం
దువేని.

చ. గణికలమంచు సర్వరసి । క ప్రివరుల్ దరిచేరి తోసి! న
న్నినయముపైడి పెండభూటి । యించితొసంగెదమంచు గాంతులన్
జూని పెదరట్లుకాదనిన । శూరతవంచన సేతురయ్య తో
తినయరోయట్లుచేసి జడ । దారులమై హరిగొల్వ శ్రీయమా.

కావున నెంతసత్ప్రవర్తనతో బ్రవర్తించినను వారకాంతా కు
లమనిన నెల్లరకు గడునీచముగనున్నది. నీపుణ్యావశమున నాతోచ్ఛ్రీమ
న్నారాయణుని దివ్యమంగళాకారమును జూడగంటిని. ఇకతన నేనును
శ్రీకృష్ణధ్యాన సామ్రాజ్యమును గైకొని శాశ్వతమైన యపవర్గసుఖ
ము నొందుదానను. ఈసంసారము నరకమునకు ద్రోయునుగాని మో
క్షము నీయజాలదు.

చింతా—అమ్మా! నీవు నాయుద్యమమునకు సహాకారి వైనందుల కెంత
యు నానందించినాను కాని యాశ్రీకృష్ణుడింతలోనే యంతర్ధా
నమయ్యెనా యెందైన దాగియుండెనా (అటు నిటు వెతకి) ఇస్వరో!

శా. ఆలక్ష్మీనిలయు బు మోముగని । కృష్ణాదర్శనంబిచ్చినన్
బాలింపన్ జనుదెంచి తేయనగ । నంతనీమారు మోహైచనన్
లోలంబాళిక నకాంతు కాంచలమునా । లోగెలగీలించి పా
దాలన్ మ్రొక్కుచు బోవనంతటనె । యంతర్ధానమయ్యెన్ జుమీ.

శ్రీహ—బాలా! నీభక్తి కాపరమపురుషుడు మెచ్చి దర్శనం బిచ్చినా
డు. మనవంశము తరించినది సందియము లేదు.

చింతా—అదిగో యెచ్చటనో చప్పుడగు చున్నది యావేణుగోపాల స్వామి కాదుకదా!

బిల్వమంగళుడు—(తలుపుతట్టును)

శ్రీహరి—(తలుపుదీయును)

బిల్వ.—(తడిసిన బట్టలతో బ్రవేశించును)

చింతా—అక్కటా! ఇదేమి తడిబట్టలతో వచ్చినారు.

బిల్వ—తడిబట్టలకేమి కాని యీరాత్రి గురిసిన పిడుగుల దండడికి నీవు జడిసికొన లేదుకద!

చింతా—అంతుచే జచ్చుటకు సిద్ధముగనున్న దండ్రిగారిని విడచివచ్చితిరా!

బిల్వ.—నేనువిడచిరాలేదు. దైవమే నాను౦డి విడదీసి నాజనకుని దన సన్నిధానమునకు గొంపోయినాడు.

చింతా—హాశ్రీహరీ (చెవులు మూసికొనును)

శ్రీహరి—ఏమి వాసుదేవమూర్తిగారు స్వర్గస్థులైనారా!

బిల్వ—ఆ! ఆలాగే జరిగినది.

చింతా—అయ్యో! ఇట్టి దురంతదుఃఖ సమయమున నెందులకు వచ్చితిరి?

బిల్వ—మరెందులకు వచ్చెదను. నిన్నరాత్రికూడ విడచియుండలేకనే.

చింతా—హా! అదృష్టహీనురాలను కదా దైవమా. అయ్యో! ఎంత అన్యాయము! యెంతఘోరము! ఎందైననిట్లుండునా!

చ. జనకుడుచావ గృష్ణకథ సేసుచుబ బొందుము రొడ్లవంటి వా
హినియదిపారగాధముగ నాశరీరజేకటిక రిమ్మగాను మిం
టను బిడుగుల్ దొరంగుచు దృఢంబుగ గొప్పతుపానుబట్ట భా
ర్యను దవరక్షణంబునకు నక్కటయొక్కతె డించివత్తురే.

హా! యెంత సాహసము చేసితిరి! సరియేకాని మీకట్టు పుట్టమున నీరక్తపు డాగులేదు ?

బిల్వ—ఓహో! అవును. కారణమేమో నాకును దెలియును.

చింతా.—మేము వీధికవాటము మూసికొంటిమికదా. మీరెట్లు లోపలకు రాగలిగిరి?

బిల్వ—నాహృదయము ప్రతిక్షణమునను నీచెంతనే కాపురమున్నపుడు నాకునన్నియు మార్గములే. కవాటముబంధింపబడినను వేరులు మాలతీతీగవలె బట్టుకొని గోడయెక్కి లోపలకు బ్రవేశించితిని.

చింత.—గోడవెలుపలనదియు నీగివచ్చితిరే! ఏదీ చూతముగాక (తెరువమీపించి చూతురు)

శ్రీహరి—అమ్మయ్యో! త్రాడనుకొని త్రాచుపాము. అదిగో పొట్టవిచ్చి రక్తముకారుచున్నది. అదిగో చూడుము పిల్లా!

చింతా—అక్కటా! దైవవశమున నాగుపాము కఱవనిదేనా! యెంత సాహసము చేసితిరి.

బిల్వ—సరిసరి దీనికేయింత యబ్బురపడుచున్నావు. నానదీకూలమునచే నొక శవమును దెప్పగాజేసికొని కృష్ణవెల్లువను దాటి యావల యొడ్డునకు వచ్చి చచ్చిన కళేబరమే యింతయుపకారమును జేసెనుకదాయని దాని జలచరముల పాలుసేయక యీదరికి మోసికొనివచ్చితిని.

చింతా—ఆఁఆఁ! శవమునెక్కి యేఱీదితిరి. ఎక్కడనున్నది ! దీపమును దెచ్చెదను జూపింపుము.

శ్రీహరి—(దీపముంజూపవలె బోయి చూతురు.)

చింతా—ఆహా! ఇది స్త్రీశవముకదా.

బిల్వ—ఏదీ! దీపమును సరిగాజూపుము.

శ్రీహరి—(చూపును.)

బిల్వ—హా పరమేశ్వరా! (మూర్ఛపడును.)

చింతా—అక్కటా! ఈమె నాప్రియుని ఆత్మబంధువురాలు కావచ్చును, లేకున్న వీరికీవిచారమేల. మహాత్మా! లెండు లెండు. ఏల మీకీవిచారము.

బిల్వ—కటకటా! ఏమని చెప్పుదును. నన్నిప్పుడు సర్వేశ్వరుండు దుఃఖ మహాసముద్రములో రాళ్లుగట్టి ముంచివేసినాడు.

ఉ. మానవతీలలామగుణమున్ దలచి నాహృదయాంబుసారె సు
జ్ఞానికులద్వయ బునకు నందనమున్ సమకూర్చుదాని వి
ద్యానిధిధారి యోగ్యులకు దానము గాను భక్తి నేలునా
మానిని జంపుకొన్ననను మానసిరాకిరిణాగ్నికీలలన్.

చింతా—అక్కటా! ఈమె మీధర్మపత్నియైన శాంతాదేవియా! అన్నన్నా! ఈమెకిట్టి దుర్మరణమేల్లు సంప్రాప్తించినది స్వామి!

బిల్వ—చింతామణీ! ఏమని చెప్పుదును. ఇట్టియర్ధరాత్రింబున నీకొన సన్నిధానమున నన్నొంటిగవిడచి పోవలదని ప్రార్థింప నీవీభయంకరరాత్రి నిసీమంగుల వానకు భీతిల్లెదవని ప్రియురాలి యనురాగముచేత బోవనీయక తీరిదని యామెను నిరాకరించితిని. అప్పుడాయువతి దుఃఖము పట్టలేక నూయిత్రోవను పై రేవునకుబోయి కృష్ణానదిలో దేహత్యాగముచు జేసియుండవోపు. నేనుప చినకొంకు వెతకులాడి వచ్చునరకు నాకీ సనము తటస్థమైనది. అప్పుడు నేను దీనినాధారముగ జేసిదివచ్చితిని. హా సర్వేశ్వరా! అన్నివిధములను వ్యర్థుడనైతిగదా!

చింతా—అన్నన్నా! ఎంతదురవస్థ సంభవించినది!

చం. బ్రతికిన యంత కాలమును ౹ భర్తకు సేవలొనర్చుచుండి, సం
స్తుతిగనినట్టి సాధ్వులవ ౹ సుంధర వెక్కురుమించుచుందు రీ
గతిమరణించియున్ దనదు ౹ కాంతునకున్ సహకారిణియైన నీ
సతివలె ధాత్రిలోన గనరాదిల సాధ్వుల నొక్కదానినిన్.
అయ్యా! వ్యామోహామూర్తి!

ఉ. ఇట్టిపతివ్రతాతిలక ౹ నిట్టియుపద్రవు టర్థరాత్రి మీ
పుట్టిమునింగినట్లు నన ౹ బోణివి జచ్చినతండ్రి చెంత మీ
రట్టె దొరంగిరాదగునె ౹ యక్కట యీమితిలేనివానలో
గట్టలుమించి కృష్ణ వడి ౹ గాం బ్రవహించెడువేళ నజ్ఞతన్.

బిల్వ—చింతామణీ! ఏమని చెప్పుదును. నాసాహసమంతకును నీవే కా
రణభూతురాలవు. ఏమందువా!

ఉ. నీముఖ చంద్రమండలము ౹ నేగణియించుచు నీయుభాండ, కే
మహిమంబె స్వర్గసుఖ ౹ లీలలటంచు దలంచుచుంటచే
నీమొహగట్ట సంతతుల ౹ నేకములొక్కట జుట్టుకొన్న జిం
తామణి! క్లేశసంతతియు ౹ ధాయధలయ్యె నిజమ్మునమ్ముమీ.

కావున నింతకును నీయందలి యనురాగమే. నన్నింతవరకు నీడ్చుకొని
వచ్చినది.

చింతా—మహాశయా!

చం. కలుగునుగాక మోహామొక ౹ కాంతయెడన్ మతిలేకదానినే
తలచుచు సర్వముల్ విడువ ౹ ధర్మమె? స్వర్గము మోక్షమో యశం
చెలులరతంబు సర్వమగు ౹ జీవధనంబుల రూపుమాపవే
కులసతిదండ్రినిన్ జనము ౹ కొంటివి నీచదువేల చెప్పుమా.

బిల్వ—లలనా! నాచదువెల్లనిన్ను వర్ణించుటకే యుపయోగపడినది.
కాని వేదమార్గ మనుసరింపలేదు,

చింతా—అన్నన్నా! ఎంతపనిజేసితివిమహాత్మా!

చం. పురువులుదొర్లు శోణితము ౹ ప్యూర్లెడుగుంటయు దుష్టవాసనల్
పరగుబిలంబు దానిసుఖ ౹ వైభవమే ఘనస్వర్గమనుచు నీ
గురునినిజంపినావు కదు ౹ గూర్చెదుభార్యను గంగగల్పి యే
తెరువునగుండెవ్రీలి ధర ౹ ద్రెళ్లకయుంటివి మూఢచిత్తుడా.

ఛీ, ఛీ, నీయట్టియవివేకిని నీవంటికులపాంసనుని నీవంటికరుణాశూన్యుని, నీవంటిమహాపాతకునేజాతిలోనైనను విని కని యుండ లేదు.

బిల్వ—ఆ. ఆ. నీవేలట్లనుచుంటివా! ఏమివింత!

చింతా—కాకిమతేము! నిజమునకరయ నట్టిదేకదా స్త్రీసుఖము.

సీ. చంద్రవన్ముఖమని ౹ సన్నుతింతురుకాని
దుర్వాసనలమల ౹ దూగునదరు
చూపులుబూవింట ౹ తూపులందురుకాని
మోహపాశములంచు ౹ నూహగనరు
కులుకుగుబ్బలపైడి ౹ కుండలందురుకాని
చర్మదుర్మాంస సం ౹ చయములనరు
నెమ్మనకినకంపు ౹ బొమ్మయందురుకాని
బుస్సదంబగుతీలు ౹ బొమ్మయనరు

గీ. కిటకిటామోహమున ౹ గన్నుగానలేక
అల్పములనధికములంచు ౹ నభినుతించి
తుచ్ఛవృత్తికిలోనయి ౹ స్వచ్ఛమైన
స్వర్గసుఖముల దోగ్రితు ర ౹ వ్వాలకుజనులై.

బిల్వ—ఆహా! ఏమీ యీయాశ్చర్యము.

గీ. నీవుచింతామణివికావొ ౹ యీవసుధను
తిరిరువతారంమెత్తిసం ౹ సారవాంఛ

దొలగయాగతినాకు బుద్ధులను జెప్పి
మార్పనూహించితివె క్షణమాత్రమున నే.

ఏమోహినీయుదంతము నాకు సవిస్తరముగ జెప్పుము.

చింతా—మహాత్మా! కాదు కాదు. మందమతీ!

సీ. నామోహనాకృతి గామించియే కదా
గురుని వ్రేల్మిడిజాపు కొంటనీవు
నానవయావనో న్మాదంబునను కదా
కులకాంతనక్కట గూల్చినావు
నాతుచ్ఛసుఖముపై బ్రీతిచేత నెకదా
గౌరవంబెల్లగంట గాల్చినావు
నాకంఠకలభాష ణములవింటనే కదా
విద్యలెల్లను మంట బెట్టినావు
గీ. కటకటా నీను తేజంబు గంగపాలు
సేయుటకుగా నమూలమీ వేయటంచు
బలికితివి కాన నైహిక పదవివిడచి
సన్యసించెద జూడుమీ సత్వరముగ.

(నిష్క్రమించును.)

శ్రీహరి—(నిష్క్రమించును.)

బిల్వ—(ఆలోచించి) ఔను. చింతామణి యథార్థవచనము చెప్పినది.
నేనే అజ్ఞానమహాఅంధకార బంధురమ్మున మునింగియున్నాను.
సర్వవిధముల వ్యర్థుడనైయున్నాను.

సీ. సంసారసుఖము తుచ్ఛము స్వర్గసుఖమే ని
త్యమటంచు బహుపురాణములు మ్రోగ
మిథ్యయీజగమెల్ల తథ్యంబు బ్రహ్మంబ
టంచు వేదాంతము లరచుచుండ

సంసృతిక్లేశపా । శము ద్రెంపుడసిసూక్తి
గుట్టలుతలమీద । మొట్టుచుండ
వచ్చురాయైహికమై । భవంబనిధర్మ
వాదముల్ తెంపలు । వాయగొట్ట
గీ. శాశ్వతైశ్వర్య మొదవు నీ । శ్వరునిగొలువ
ననుచు బుగ్గలునల్మి । మహాత్ములెల్ల
బుద్ధిచెప్పుచునున్న నీపుణ్యగోష్ఠి
గిలుపవెడిపోయినాడ నాకర్మమేమొ.

చింతా—(యోగినియైప్రవేశించును.)

బిల్వ—(చూచి) ఆహా! పరమపవిత్రురాలవుకదా చిత్కళా!
(చేతులుకట్టుకొని)

ఉ. తల్లి వివాహసంచయము । దగ్ధముసేయగ వచ్చినట్టి సం
కల్పితాంగి నీవు, మము । గారికి దగ్ధము సేయనెంచు వి
కల్పిత నుకాపురమును । గాఢదవారిధిముంచి దేల్పగా
తల్లిగవచ్చినట్టి సతి । సాధ్వి నావందనముల్ గ్రహింపుమీ.
(పాదములకు నమస్కరించును.)

చింతా—ఆ, ఆ, వలదు. మీరు నాకునమస్కరింపగూడదు. మీకు దాసురాలనుగదా.

బిల్వ—కాదు నాకు తల్లివేకాదు జగజ్జననివి.

శా. నాయజ్ఞాన మహాంధకారమును సు । జ్ఞానప్రభాదీప్తిచే
మాయఁజేసి యపారమోక్షసుఖ । సామ్రాజ్యంబు జేకూర్పగా
జేయుకోవచ్చినచిత్స్వరూపిణివి దా । సీభూతవే నిప్పు మో
హాయత్తంబగు బుద్ధిఁబోనడచి । యమ్మా జ్ఞానవిద్యాధనీ.

చింతా—మహాత్మా! చూడుము మీ ప్రపంచము సర్వమునశ్వరమైనది. దీనికి మూలకారణుండైన భగవంతుడు శాశ్వతుడు. జీవులు

స్వకర్మలచే బుట్టుచు బెరుగుచు వ్యామోహమున మునింగి చచ్చుచుందురు కావున బ్రతిపురుషుడును భవబంధమును ద్రెంచికొని యానిత్యునిసేవించి మోక్షమందవలెను. యింతివ రకజ్ఞానంబునంబడి పాడైతిమని విచారింపవలదు. సర్వకారణు డైన జగదీశ్వరుని మాయయేకాని వేరుకాదు. నీవు విజ్ఞావం తుండవై వచ్చినవారికై విచారింపవలదు. గడచినరాత్రి నాకు శ్రీకృష్ణపరమేశ్వరుండు స్వప్నమున సాక్షాత్కరించినాడు. ధ న్యురాలనైతి. నదిమొదలీయైహికసుఖముల ద్యజంప సమకట్టి తి. నింతలో మీమాయనాటకము ప్రదర్శింపబడినది. నాకీ మాయానే పథ్యము తొలగిపోయినది. నామనసువ కెందు జూచినను భగవంతుండు కనుపట్టుచున్నాడు. మీరును ఆసచ్చి దానందమూర్తి చరణారవింద భజనాతత్పరులై అనుపమాన మైన అపవర్గ సౌఖ్యమునందుడు. జన్మదరింప జేసికొనుడు.

బిల్వ—ఓహో! ఏమీపుణ్యము. తల్లీ మంగళగుణవల్లీ! అపవర్గ సు ఖామృతవల్లీ! నీవెంత ధన్యురాలవో కదా!

గీ. కులటపుత్రికవైయు గోకకుల శశాంకు
కృష్ణపరమాత్మ కనుల కవీక్షించినావు
ధన్యవైతివి మున్నెవ్వరి కతంబుజేసి
నావో నీభాగ్యమహిమ నెన్నదరమానె.

చింతా—మహాత్మా! నాసర్వసంపదలును బీదలకు ధారవోయుమని నాతల్లి కాజ్ఞయిచ్చియున్నాను. అమ్మానీవట్లుతప్పక సేయుము. చీకటియెల్ల నమసిపోయినది. అదిగో ప్రభాతమైనది. మరీచిమా లినిభగవంతుండు ఉదయగిరిశిఖరము నధిష్ఠింపవచ్చుచున్నాడు. మహాత్మా! నీవికవిజ్ఞానమూర్తివై భగవంతు నారాధించి యప వర్గసుఖము ననుభవింపుము.

బిల్వ—జ్ఞానమాంబ! మహాప్రసాదము. పంచత్వముఁ బొందిన నాతండ్రి
కిని నాభార్యకును విధిక్రియల నెరవేర్చుటకు గామశాస్త్రిని
నియోగించి నేను కర్మసన్యాసమును జేసి విరాగినై భగవంతు
నారాధించెదను. కాని నాకిప్పుడు ప్రథమగురువుడవైనను శ్రీ
కృష్ణమంత్రరాజము నుపదేశించుటకు నొకసద్గురువు కావల
యును. జగన్నాథ గోపాలకృష్ణా! అట్టిసద్గురువును నాకు లభిం
పఁజేయుము.

సోమగిరి—(యోగిప్రవేశించి) వత్సా! బిల్వమంగళ! ఏల లభింపకుండు
ను. నేను సోమగిరియను యోగీంద్రుఁడను. మీ పశ్చాత్తాపసం
భాషణలను వినియున్నాను. ఈశ్వరు డనంతకళ్యాణగుణుఁడు.
అపారకరుణోపేతుఁడు. ఆశ్రితజనమందారుఁడు. ఎన్నిపాపముల
జేసినను జ్ఞానముచే బశ్చాత్తాపముపడిన వానిని రక్షించును.
నీ సామర్థ్యమును నీ వెరుంగకున్నావు. నీయందు విజ్ఞానమయము
లైన సద్వాక్కులును లీనమైయున్నవి కాని వాటిని ఐహికసుఖ
ములపాలుచేసి వ్యర్థుడవైతివి. ఇప్పుడా విష్ణుమాయ తొలఁగి
పోయినది. ఇప్పుడు పశ్చాత్తాపముచే దగ్ధమైన తేజము మన
ల నంకురించినది. భగవంతుఁడు నీకు మోక్షమీయదలంచి యే
కోలుత నీతండ్రిని నీభార్యను బంచత్వము నొందించి తనసాయుజ్య
మొసంగినాఁడు. ఇంకనూ నిన్ను బరీక్షించును కాని మరల
మోహమునఁబడక విజ్ఞానుండవై యీశ్వరుని సేవింపుము. నీకి
పుడే శ్రీకృష్ణమంత్రము నుపదేశించెదరమ్ము. నీవు లీలాశుకు
డవని ఖ్యాతినిబడసెదవు.

బిల్వ—మహానుభావ! మహాప్రసాదము. ధన్యోస్మి ధన్యోస్మి. దేవా!
ఆదినారాయణ గోపాలకృష్ణ!

చ. చదివియు మత్తుచేత వెలఁ జానలకో విష నొచ్చుచుండినన్
సహియుడనై స్వరాగములఁ జూపి యనాశ్వతమీశరీర సం
పదయుసి తెల్సి గాని నిశఁ వాక్కుల ముం జేసి
పదముల జేర రాజగురు నయని జూపితి వెంతప్రేముయో.

చింతా—మహాత్మా! యోగిపుంగవ! మీదర్శనమ్మునం జేసి కృతార్థురాలనైతిని. నన్నుగూడ యుపదేశవిశేషబున నుద్ధరింపుటకు బ్రార్థించుచున్నదానను.

సోమగిరి—చింతామణీ! నీసత్ప్రవర్తనచే భగవంతుడే నిన్ను సాక్షాత్కరించినాడు. నీకిక యుపదేశము నిమిత్తము లేదు. మనోజపము జేసికొన్న దరింతువు.

చింతా—మహాభాగ్యము. మీకివే నమస్కారంబులు.

సోమ—ధన్యురాలవైతివమ్మా. బిల్వమంగళా నీవును ధన్యుడవు.

బిల్వ—చిత్తము. (సోమగిరి నిష్క్రమించును.)

చింతా—ఓగోపాలకృష్ణ! మహానుభావా.

చం. ఉరుతరభక్తిగానల మహాగ్రేతపంబును జేసనన్ మునీ
శ్వరులకు సుదర్శనము ప్రాప్తము గాదు క్షణంబులోన భా
సురమగు మీదురూపమును జూడగగల్గితి స్వప్నమందు నా
చిరతరపుణ్యమేమని వచింతుచు శ్రీహరిలోకబాంధవా.

(నిష్క్రమించును.)



బిల్వమంగళ

అను

చింతామణినాటకము.

చతుర్థాంకము.

రంగము — పురవీధి.

చింతామణి (ప్రవేశించుచు) — ఓ నారీమణులార ! ఓ వారకాంతలార !

సీ. పొట్టకోసము మానమును నమ్ముకొను గరితా

చారగుణమానవతులార । నారులార

పూటకై యన్యమా । గోషముల్ విడనాడి

చిలుకగూయుచునుండు । పడఁతులార

తుచ్ఛసౌఖ్యమునకై । దోషమోచక జార

లను రమియించుచునుండు । లలనలార

ధనకాంక్ష కుష్ఠగా । త్రునైనను సేవించి

పరకాంగిటకుదార్చు । సకియలార

గీ. సరగ విడనమ్మ మీ వ్యభి । చారవృత్తి

బనులనేర్చుకొనియైన । బ్రతుకలేరె

ఘనము బరువునుగలదె యీ । హీనవృత్తి

జేయువారికి వసుధలో । జేటెలార.

స్వామీ! గోపాలకృష్ణ! ఏదీ నీదివ్యమంగళ విగ్రహము నొకసారి నా కనులకుజూపి పోవా! తండ్రీ! నీపదభక్తురాలనుకానా! ఏమీ వారకాంతకు బ్రత్యక్షదర్శన మీయనా యని సందేహించుచుంటివా! నాథా!

గీ. భోగినీకులమున నేను ॥ బుట్టియున్న
నాప్రవర్తన నెఱుగవా ॥ నాథ నీవు
యేకపతిగూడి యోగ్యనై ॥ యెసగ లేదె
దోషమున్న క్షమింపుమో ॥ శ్రీయుజాక్ష.

దేవాదిదేవా కంసాపహారీ! నిన్నొక్కవరంబు గోరుచున్నాను. ఏమం దువేని,

గీ. భోగపుం గులమునబుట్టి ॥ పూర్వబోంట్ల
కెన్న దేర్పాటుచేసిన ॥ హీనవృత్తి
మాన్పగదయ్య గోపికా ॥ మానచోర
వేరువృత్తుల మాకు గ ॥ ల్పింపుమయ్య.

[తెరలో]

శ్లోకం॥ చింతామణిర్జయతు సోమగిరిర్గురుర్మేశిక్షా గురుశ్చభగవాన్ శిఖి పింఛమౌళిః। యత్పాదకల్పతరుపల్లవ శేఖరేషు। లీలా స్వయంవర రసంలభతే జయశ్రీః॥

చింతా—(ఆలకించి) ఓహో! ఎవ్వరుచెప్పమా! నాకర్ణములు కమృతపానముచేయుచున్నవారు (చూచి) ఓహోహో! ఆ మహాత్ముని దివ్యమంగళాకారమెంత శోభస్కరముగనున్నది.

సీ. అలనాడు త్రిపురకాం ॥ తలకు బోధింపగా
నేగిన బుద్ధయో ॥ గీంద్రుడనగ
మిథ్య యీజగమెల్ల ॥ దథ్య మీశ్వరుడని
యుచ్చదెల్పెడు శుక ॥ యోగియనగ
భగవంతు బొగడిన ॥ భవబంధములు వాయు
ననిచెప్పు నారద ॥ మునియనగ
వైరాగ్యమె సుమా ॥ పర సాధనమటంచు
జాటు సనందన ॥ స ద్యమియన

గీ. తులసిపేరులు చంగావి ధోవతులును
గలిగి యీబిల్వమంగళ ఘనుడెవలెగె
బాణతలమ్మున వైకుంఠ పదవినొసగు
కృష్ణమంత్రంబు గడు జపి యించుచుండి.

బిల్వమంగళుడు—(యథోక్తముగ బ్రవేశించును.)

(చింతామణిర్జయతు అను శ్లోకము మరల పఠించుచు ఆకస మువంకజూచి) మహాపురుష శ్రీకృష్ణా! ఏది నీదివ్యమంగళవిగ్రహ సందర్శనంబును జయింపవా! ఆహా! ఎంతజగన్మోహనాకారము తండ్రీ! నీదివ్య తేజంబు ఆహా! ఆహా! ధన్యోస్మి ధన్యోస్మి.

శ్లో॥ బర్హోత్తంసవిలాసికుంతలభరం మాధుర్యమగ్నాననం।
ప్రోన్మీలన్నవయౌవనం ప్రవిలసద్వేణు ప్రణాదామృతం।
ఆపీనస్తనకుట్మలాభిరభితో గోపీభిరారాధితం।
జ్యోతిశ్చేతసినశ్చకాస్తి జగతామేకాభిరామాద్భుతం॥

చింతా—ఆహా! మహానుభావునకు భగవంతుండెంతలో సాక్షాత్కారు డైనాడో! మహదానందము కదా!

ఉ. కానల గాలిగ్రోలి చిర కాలము సత్తపమాచరించినన్
మానులకున్ లంభింపని ది మాధవమంగళమూర్తి దర్శన
శ్రీనిధ యంతలోన నసి చేత లభించె మహాత్ముడైన యీ
జ్ఞానిక నద్దిరాసుకృతి సంపదయున్న నిటుండగావలెన్.

మహానుభావ! మీప్రయాణమెక్కడికి?

బిల్వ—(చూడక యే) ఎవడవునీవు?

చింతా—దేవా! మీదాసురాలు,

బిల్వ—ఓహో! నీవాతల్లీ! (చేతులుజోడించి)
„శ్లో॥ చింతామణిర్జయతు” అని చదువును.

చింతా—స్వామి! అభినవయోగీంద్రా.

శ్లో॥ సంసారే కింసారం.

బిల్వ—కంసారేశ్చరణకమల పరిభజనం ।

చింతా—జ్యోతిఃకిమంధకారే ।

బిల్వ—యదంధకారేంచుస్మరణమ్ ॥

చింతా—ఆహా! ఎంతలో నెంతఅంతర్ముఖుఁడైనవాఁడు! ఏమిభక్తి. ఏమి వైరాగ్యము. మహాత్మా! ఇపుడు మీవాంఛితమేది?

బిల్వ—తల్లీ! వాంఛితమా.

శ్లో॥ ఆభీరవనవని తస్కర మాశ్రితగృహం । ఏభారిణాపరిదృంం ముగ్ధ మాంగముదరాకేః । దిశతుభువన కృచ్ఛ్రచ్ఛేదితాపింఛగుచ్ఛ చ్ఛవినవనీఖపించాలా చితం వాంఛితంనః.

చింతా—ఆహా! భగవంతుఁడు కరతలామలకమైనవాఁడు. ఇఁక సందియము లేదు. స్వామీ! ఇపుడు మీప్రయాణ మెచ్చటికి?

బిల్వ—స్వామియైన శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధురాపురమునకు (పైకిచూచి)

మ. అహుగోమంగళమూర్తి కృష్ణుఁడు విమానారూఢుఁడై మింట దా
నహుగుండెమ్ముల రుక్మిణీతరుణి శ్రీరాధాసమేతుఁడై యొత్తి వెం
బడినే తెంచుచు సిద్ధసాధ్యగణముల్ సన్మునుల్ నుతింపఁగ నా
యెడవిచ్చి పిలుచుచున్ పిలుచుచు న్నెన్ గారణం బేమొకో.

కానిమ్ము నేనొక్కమాఱు పైకెగిరి యాయన పాదపద్మముల బట్టుకొందునుగాక (పైకెగిరి చేతులతో పట్టుకొనుట నభినయించి)

ఉ. చిక్కితివౌరగోపికల చీరలదొంగిలి పొన్నచెట్టుపై
నెక్కిన కృష్ణ! నవ్విడచి యొందాలకేఁగెద నీవు భక్తులం
దొక్కఁడఁగాని పాపముల కొనామముసేయని నీకు భక్తస
న్నుకటకింబుతో మనుప నా! యదువల్లభ నిను దక్కితిన్.

నన్నురక్షించితినని యభయంబిచ్చువరకు నీపాదములను విడచువాడను కాను (నిష్క్రమించును)

చింతా—హా! ఈలీలాశుకుని మహిమ అనంతమైనది కదా! ఇక నాభాగ్యమెట్లున్నదో. దేవాగోపాలకృష్ణ!

చ. కలలనుదోచి మోదమును గల్గగజేయుటె కాదుతండ్రి! మం
జులతరమందహాస పరిశోభితమౌ ముఖమండలంబు నా
కలుషమువాపజూపగదె కంజదళాక్ష! గణింపబోకు నా
కులమును వృత్తమున్నిఖిల గోపగణంబుల గుబ్బబోవవే.

ఆహా! ఆగోపగోపీజనంబులు తొలిజన్మంబున నెంతపుణ్యమును జేసిరో! వారికిని నాకును సామ్యమా ఓలోకనాథా!

మ. కలనోజాగ్రదవస్థనో స్థిరమతిన్ గన్గొంటి నీదివ్యమం
గళమూర్తిని దానిచే సఖుసుద గ్ధంబయ్యె నాకింక, బా
పలవంబన్నదె యొక్కమారునిను దల్పన్ దూదిగుట్టల్ మహా
నలవేశంబున గాలిపోయెడు క్రియన్ నానాదోషముల్ పాయవే.

ఇదినామాటకాదు. వేదములే ఆట్లు ఘోషిల్లుచున్నవని బుధులు సెప్పెదరు. స్వామీ జగన్నాధ! లీలాశుకునకు సందర్శనంబిచ్చినట్టుల నాకొకసారి దర్శనం బీయవా! తండ్రీ!

మ. కలంగోనైనను బిల్వమంగళునివినా గాంక్షింపలే దన్యునిన్
గులవృత్తిన్ విడనాడి సాధ్వవలె నే గోనాథయంచున్ సదా
ములలోకాంతము బట్టి భూపతులు నా యొక్కనదర్శ్వంబు ము
గలబోగోసిన నొప్పలేమకద నీ కంఠాంక్షింపవే.

కావున నీదర్శనం బొసంగుము. జగద్రక్షకా గోపాల కృష్ణా! నాయీ పాపిష్టి కనులకు బొడసూపవా! అల్లదైన నిదిగో కన్నులనూడిపికొనెదను. నామనోదృక్కులకైన గనుపడుము (కన్నులుపీకొను) ఆహా పరమేశ్వర! ఎంతచక్కగనుంటివి! ఓహో విశ్వమయ!

చ. నదులుభువనంబులున్ గిరులు నాకముభూమియు నారసాతలా
స్పదమగు వస్తుసంచయము సర్వసరీసృపకీటకాదులున్
బదపడిమానవుల్ దివిజ వర్గము నీవని తోచుచుండె నో
సదయ జగత్స్వరూప! నిను సన్నుతిసేయ సమర్థురాలనే.

ఆహా దేవాదిదేవా! ఆదిమధ్యాంతశూన్య! దాసురాలిమీద కటాక్షము వచ్చినదా! నీవిశ్వరూప సందర్శనమున ధన్యురాలనైతిని. మహాత్మా! అజ్ఞురాలనగుటచే నీరూపమును జూపి బోధింపుమని ప్రార్థించితిని కాని యేరూపము నీదికాదు. అట్టివిశ్వమయమైన నీరూపమును నేను చూడగలుగుదునా! సర్వప్రపంచము నీలో నడగియున్నది. నీవు అఖిల ప్రపంచమం దడగియున్నావు. స్వామీ! తొల్లి మాఱు లీనురాలైన గండకి భక్తికి మెచ్చి యామెగర్భమున సాలగ్రామరూపములుగ నవతరించి యామెను కృతార్థజేసితివి. మఱియు అవధూతలకు గురుత్వము సలిపిన పింగళియను వేశ్యకు దివ్యజ్ఞానంబిచ్చినావు. నన్నిప్పుడుద్ధరించినావు. జగన్నాథా! ఇక నీజన్మస్థలమైన మధురానగరమునకు బోయెదనుగాక. ఇకనీవిశ్వరూప ముపసంహరింపుము (కన్నులు తెరచిచూచి ఆకసమువంక జూచుచు నిష్క్రమించును.)





బిల్వమంగళ

అను

చింతామణినాటకము.

పంచమాంకము.

1 రంగము— బృందావనోద్యానము.

[సులభ, సుశీలప్రవేశించెదరు.]

సులభ—ఓసీ! సుశీలా! చూచితివా! యీకదంబ వృక్షమెట్లు పుష్పించినదో?

చ. రంగరురంగులీను పరిసంవ్యాపులనొప్పు మరందబిందువుల్
రంగుగనారగించి భ్రమరంబులు మత్తిలి స్వేచ్ఛనేగి స్వీ
యాంగనలన్ గొరంగి కలకేయన్ జరియించుచు వాతలోన దె
ల్వాంగగ యోంకారమ్ము సేయుచు సంచరించెడునల్లదె కంటివే చెలీ.

సుశీల—ఔనమ్మా! ఎంతచక్కగ గనిపెట్టితివమ్మా! నాకు జూడంజూడ నబ్బురమగుచున్నది. త్రాగుబోతుల గతియిదియే కదా!

సులభ—ఒకత్రాగుబోతు తనమే కాదు, దుర్వ్యసనంబులందు గలిగిన వారందరి గతులు నిట్లే యుండును.

ఉ. ఎవ్వనికైనగాని వ్యసనంబు సేచ్ఛజనింపగరాదు పుట్టినన్
దవ్వగు సంపదల్ గురులు దారలుబంధులు పౌరవర్గముల్
రవ్వలపాలుసేయుదురు ప్రాభవగౌరవమున్న సర్వమున్
దువ్వలుమేయువానికి గతుల్ తలపోయ హుళక్కియే సుమీ.

సుశీల—ఔనమ్మా! మాయన్నగారు నీవు చెప్పినట్లే జరిగినది. వాడాళ

భోగముదానినిమరగి సర్వమును దగులబెట్టినాడు. వానిని మాతండ్రి చెట్టునకు విరచికట్టి కర్రకోల కాలుపును వేసినాడు కాని వాడు మాత్రము మానలేదు. ద్రవ్యము శూన్యమైనప్పు డు నాయింటికి రానలదని వేశ్య సిరాకిగి చగా నచ్చటచ్చట దొంగతనమున సంపాదించి యిచ్చినాడు. ఇప్పటికిని దానితో గాలక్షేపము సేయుచునే యున్నాడు.

సులభ—ఔనది నిజమే. దుర్వ్యసనంబున దగిలిన వారిని మరలింప బ్రహ్మాదులకైన వశముకాదు. పురాకృత కర్మపరిపాకంబున గాని తిరుగరు.

సుశీల—ఔనమ్మా అటులె. మాయన్నకష్టమనుభవించుచుంటిమి. నాకు సర్వము అనుభవమే అమ్మా కాని యీకదంబ పుష్ప ములన్న మీకు మిక్కిలి ప్రియముకదా! కారణమేమి?

సులభ—ఓసీ! ఈపుష్పంబులు కాత్యాయనీ దేవికి మిక్కిలి ప్రియ ములగుటచే నేను దేవపూజకై కొటిని దప్పక గొంపోవుదును.

బిల్వ—(ప్రవేశించి ఆకసమున జూచుచు) ఓహోహోగోపాలకృష్ణ! యెట్టివిలాసలజూపుచుంటివి! మహాత్మా!

శ్లో. యద్వేణుశ్రేణిరూపస్థిత సుషిరముఖోద్గీర్ణ నాదప్రభిన్నా।
పేణాక్ష్యస్తత్క్షణేనత్రుటిత నిజపతి ప్రేమ బన్ధాబభూవు।
అస్తన్యస్తాలకాంతాస్ఫురద ధరకుచద్వంద్వనాభిప్రదేశాః।
కామావేశప్రకల్ప్య ప్రకటితపులకాః పాతుపీతాంబరోనః॥

ఓహో! జగన్నాథ! నీమురళీగానమహిమ వలన గోపికలు భర్తలయం దలి ప్రేమలను విడచి శిఖాబంధములునుపీడి కుచములుబ్బ అధరము చలింప గానుకంపింపం బులకాంకురిత శరీరలై యెట్లు నీసన్నిధికి వచ్చి నారో! ఆహా మహాపురుష. నీయట్టివాడే యిట్లు వల్లవీస్త్రీలను మన్మ థాయత్త చిత్తులజేయ లోకములోని యస్మదాదుల చరిత్రము లెట్లుం

సుమ (యెదుటజూచి) ఓహో! నాప్రియురాలు చింతామణి యిక్కడకు వచ్చినదే ఆహా! యెన్నిదినములకు జూచితిని (ముందునకు నడచును)

సులభ—చెల్లెలీ! ఈయోగి యెవ్వడో నన్నుగామాతురుడై సమీపించుచున్నాడు. బోవుదము రమ్ము (నడచుచున్నారు)

బిల్వ—ఓహో! నాప్రియురాలు నన్ను జూచి పారిపోవుచున్నదే (నడచును)

[[illegible] సులభ, సుశీల ప్రవేశింతురు.]

సులభ—పాట॥ (పోవుచున్నాడేఅను వరస)

వచ్చుచున్నాడే నాపైని మోహము నాయోగి॥ వచ్చుచున్నాడే॥

సచ్చరిత్రుడు యోగియైయు । జాల మోహమందీ వేట॥ వచ్చుచు॥

బిల్వ—([illegible] ఈపాటనునే)

ఏగుచున్నాడదియో । [illegible] వదలి నన్ను గాసి॥ ఏగుచు॥

యోగియైన సిగ్గులేడ । సుఖముకల్గదాయె నేచి॥ ఏగుచు॥

(విష్క్రమించును.)

సులభ—(మరల బ్రవేశించి.)

కామమర్మము [illegible] లకుడక్కి మెంచకుండానితడు । యింతమోయ నన్నెనయ

నచ్చె । నేమిసేతునమ్మ నేను । వచ్చుచున్నాడే॥

(నిష్క్రమించును.)

బిల్వమం—(ప్రవేశించి) ఇంతవాడటంచు మదిని । యెంతకుంద బోవుచుండె ।

సుంతయైన నన్నుదేరి । చూడకుండనేమిసేతు॥ ఏగుచున్నాదే॥

(వెళ్లును.)

సులభ—చెలువమెచ్చి పంచశర శ్రీరాగరసాంబుపొంగ । కలుషమించు దలపకనను

కలయజూచె వేడ్క [illegible]॥ వచ్చుచున్నాడే॥

బిల్వమం—అనుసరించు నన్నునీవు।ఆదరింపకుండబోకుమె శ్రీరాగము
నమ్మరాదు । నీరుబుగ్గవంటిదె యీ॥ ఏగుచున్నా దే॥
(అనుసరించును.)

సులభ—కామభోజి నరుల కెపుడు । గౌరవంబు లేమిగదా । ప్రేమమీరగాను ప
రుల వెలగిగూడ జూతురయ్యో॥ వచ్చుచున్నా॥

బిల్వా—చింతామణి కాదోయీ । (చిగురుబోణి నన్నుజూచి) పంత మొప్ప
బరచుచు నన్నింతన్మైన జూడదయ్యో॥ ఏగుచున్నా దే॥
(అనుసరించును.)

సులభ—కళ్యాణగుణము లేనియీ । ఘనుని వేమ మేలనయ్యో।
శిల్యమృగము గోరూపము । నరగదాల్చి యున్నగతిని॥
వచ్చుచున్నా డే॥

బిల్వా—ఈకళ్యాణిని నెనయక । యెట్లుబ్రతుకు వాడనయ్యో।
ఆకృష్ణుని లీలగాంచి ఆసపడినవాడుగదా॥ యేగుచున్నా దే॥
(నిష్క్రమించును)

సులభ—(మరల ప్రవేశించి) చెలీ సుశీలా! ఈతడెవ్వడో సిగ్గులేక నావెంటబడి వచ్చుచున్నాడు. నీవు పరుగున నింటికిబోయి నానాథుని బంపుము నాకాయాసము వచ్చుటచే మెల్లగవచ్చెదను. పురము సమీపించితిమికదా.

సుశీల—అమ్మా! చిత్తము (నిష్క్రమించును.)

సులభ—అమ్మా! పరుగువెట్టలేక ఢింపుల నాయాసము నందితినికదా నాశివి తేశ్వరుడిప్పుడే రాగలడు.

విజయవర్మ—(ప్రవేశించి) ఏమిప్రాణేశ్వరీ! నన్ను వర్తమానించి యింతాయాసము ననుభవించుచున్నావు కారణమేమి?

సులభ—జీవితేశ్వరా! అల్లదే యోగీంద్రుండెవ్వడో నన్ను గామించి నావెంటబడి వచ్చుచున్నాడు చూడుడావంక.

విజయ—ప్రియురాల! ఏలయీ పిలభయమందెదవు?

చం. మిడుతకు వహ్నిజంకునొకొ ? మిక్కిలి యబ్బురమైన మాటలీ
వడువున జెప్పుచుంటివతి ? వా! భయమింతయులేదుసుమ్మి యీ
యెడభగవంతుడే నిను బ ? రీక్షయొనర్పగవచ్చినాడొ! యే
జడుడొ విమర్శజేసి కడు ? జ్ఞానముచెప్పి మరల్పరాదొకో.

సులభ—నాథా! నేనొంటరి మాటచేతను అతడు మదాంధుడై మాటలనాలకింపక పైబడునేమోయని భయపడి వచ్చితిని.

విజయ—సరే. అదియు నుచితమే. నీవాచెట్టుచాటుననుండుము. నేను ముందుగ నాతని విమర్శి జేసెదను.

సులభ—(సమీపమున నవలనిలచును.)

బిల్వ—(ప్రవేశించును.)

ఉ. ఎందుల కేగియుంటివో చె ? లీ

విజయ— చెలియన్న తే యోగివర్య

బిల్వ—నా వేదముదస్కరించి కడు ? దీవిగబోయినకాంత

విజయ—యోగులాచందము మోహ ముం ? దుటపశ్నస్తమె! యె వ్వరుచెప్పిరయ్యా

బిల్వ—ఆనందకుమారకృష్ణుడె ఘు ? నంబుగ బోధనొనర్చెనియెడన్.

విజయ—(తనలో) ఓహో! ఈయోగీంద్రుండు శ్రీకృష్ణభక్తుండు. ఆమహాత్ముని లీలలగాంచి వ్యామోహామునొంది యుండవచ్చును. (ప్రకాశముగా.) సాధుచంద్రమా! పరకాంతల నపహారింపుమని మీకాకృష్ణుండు బోధయొనర్చెనా!

బిల్వ—పరకాంత యెట్లయ్యె. ఆలలనామణి నన్నింతవానిగ జేసిన చింతామణికదా.

విజయ—కాదుకాదు. ఆమెనాభార్యసులభ. ఆదే చూడుము (చూపును.)

బిల్వ—(సులభనుజూచి) నీభార్యయేమే యగుగాక. చింతామణిని బోలి యుండి నాహృదయమును ఆకర్షించినది కావున నీవు నాకను కూలవతి కావలయును.

విజయ—(తనలో) ఇదేమివింత! ఈమెనాభార్యయని చెప్పుచుండి నను తనకు వశపరచుమనుచున్నవాడు ఇదేమి వెఱ్ఱివాడా కామాంధుడా లేక మానవభావముల బరీక్షింపవచ్చిన హరియా.

గీ. అధిక విజ్ఞానశీల నా కీ యతివనిపుడు
హరి పరీక్షింప నీగతి నరుగుదెంచి
యుండ నోపును లేకున్న యోగి యెడ
బతిని సతిగూర్పనునుచును బలుకు టెటు.

ప్రియురాల! నీయభిప్రాయ మేమి?

సులభ—పూజ్యులమాట యొల్లోల్ల.

విజయ—మహాత్మా! మీమనోరథము నీడేర్చుకొందురుగాక! దయచేయుడు.

బిల్వ—మంచిది (అందరు నిష్క్రమించెదరు.)

[2 వ రంగము:—సులభ శోభనము.]

(బిల్వమంగళుఁడు శయ్యపై గూరుచుండును.)

బిల్వ—గీ. ఇంతవరకును రాకుంట కేమికతము
పన్నువాంచి నీగతి బన్నినాఁడొ
లేక వచ్చినా తెలియదీ లీలభర్త
భార్యనొరునకు నర్పించు వాఁడుకలఁడే.

సులభ—(ప్రవేశించి వట్టనేల జతికిలబడును.)

బిల్వ—ఆ, ఆ, సుందరాంగీ! ఈపర్యంకమున గూరుచుండుము. భూమిమీద గూర్చుండకుము.

సులభ—యోగిపుంగవా! ఎందువలన.

బిల్వ—ఏమందువా!

చం. అనుపమమూల్యమైన కన / కాంశుక మీతడి నేల చిత్తడిన్
బనివడినానిచీకియిట / పైధరియింప నన ర్హమౌగదా
ననజదళాక్షి! యోగ్యమగు / వస్తువు నారక పాదు సేతురా
చనువునవచ్చి నాదు సర / సన్ గియి సేసి ముదంబొసంగుమా.

సులభ—మహాత్మా! విచిత్రముగ జెప్పుచున్నారే!

చం. నిగమకళాపరిపూతమయి / నిర్మలమై భగవంతుగన్నైనన్
దగిన భవన్మనంబె నిర / తంబును దుచ్ఛపు సౌఖ్యవృత్తికై
తగిలి యమంగళ బాహు వృ / థా చెడిపోవగ గట్టుబట్టకా
జగివిషనంచు శంకి బుధ / శేఖర! చాకలి లేదె తీర్పగన్.

బిల్వ—(స్వగతంబుగో యోజించి) ఏమంటివి మరల చెప్పుము.

సులభ—యోగీంద్రా! చెప్పుటకేమున్నది. సర్వము గొంచెము దూర దృష్టితో జూచిన మీరెఱింగినదియే. ఈ మాయాప్రపంచమున జీవకోటికి రెండు మార్గములేర్పడి యున్నవి. ధర్మము అధర్మము, జ్ఞానము అజ్ఞానము, పవలు రాత్రి, కీర్తి అపకీర్తి, స్వర్గము నరకము, కష్టము సుఖము, విజ్ఞానులు ధర్మసుకృతములను జేసి పుణ్యమును సంపాదించి శాశ్వతమైన యపవర్గసుఖమునందెదరు. అజ్ఞానులు దుష్కర్మ జేసి ఘోరనరక కూపంబునం బడి దుఃఖమనుభవింతురు. మనసు కోతివంటిది. దానినెటుత్రిప్పిన నట్లుసంచరించును. సుకృతములకు నలవాటు చేసిన సుకృతములను జేయును. దుష్కృతముల కలవాటుపరచిన జెడుగుల జేయును. ఈశ్వరుడు ఆత్మరూపేణా ప్రతియుపాధియందున నుండును. అతనికి భార్య మాయాదేవి. ఆమాయ అతనిననేకసార్లు ఆవరించి యనేక దుష్కార్యములను జేయుమని చెప్ప

చుండునుకాని ఆమాయకు వశుడుకాక తనంతటదాను సర్వో కారుడై ప్రకాశించును. శృతి=వచస్యుపరతే ప్రాప్యయయే కోమనసాసహః అని భగవద్వాక్యము అనగా మనసుతోనే కీభవించిన వాక్యములచే నడగి మడగి మాయాదేవి బోధనల కు జెవినొగ్గక మెవడువర్తించునో వానికిదప్పక స్వారాజ్యము లభించును అని చెప్పబడియున్నది కావున విజ్ఞానులు మాయకు లోబడక సోహంబ్రహ్మ॥ యని పరమేశ్వరసన్నిభులై మోక్ష మునుగాంతురు. అజ్ఞానులు అవిద్యయను భార్యకు తనజుట్టుచేతి కిచ్చి ఆమెయెట్లాడుమనిననట్లాడు జీవివలె సంచరించి పాపకర్మ లకులోనై దుఃఖముల ననుభవింతురు. మీరుమహాయోగి వేష మును ధరించి జ్ఞానివలె సంచరించుచున్నారు.

గీ. కావివలువల దాలిచి ¦ కంఠమందు
దులసిపూసల దండలు ¦ కలసియూని
యోగులమటంచు జపమాల ¦ నోలిద్రిప్పి
సంతమాత్రాన ఘనయోగి ¦ యగునెతలఁచ.

కావున మీమనస్సును మీరు స్వాధీనము జేసికొనక దానిసన్మార్గ మునబెట్టి పాడుచేసికొనునప్పుడు అత్యల్పమైన యీవస్త్రము పాడు పడిన గోదువయేమిస్వామి. ఐహికసుఖంబులు నరకకారణంబులని బుధులు చెప్ప వినలేదా ?

బిల్వ—తల్లీ! మహాప్రసాదము. నీవింకనూ చెప్పవలసినది యున్న జెప్ప వేడెదను.

సుల—ఇంక జెప్పుటకేమున్నది. వివాహాదులు సద్గతుల ద సంతానము కొరకై పుట్టినవేకాని కామేచ్ఛకొరకు బుట్టినవికావు. విజ్ఞానులు విషయేచ్ఛయందుదగుల్కొనరు. తాముసువిజ్ఞానులగుటకుబ్రార్థన.

బిల్వ—ఓహో తల్లీ!

చ. రవికిరణాళిచేత తిమిరంబును బాపనగాంగవారిచే
జవురుగలట్టి పాతకమును శీఘ్రముగా హరియించునట్లు నీ
పావనులబోధచేత సులభంబుగ నాయవివేకమారె, నీ
భువనము లుద్ధరించుటకు బుట్టిన శాంకరివిప్ర తల్లిరో.

సుల—మహాత్మా! అల్పమతిని నన్నట్లు స్తుతింపవలదు.

బిల్వ—మంచిది అట్లనుట నీకుచితమే కాని యొక్కవస్తువును యాచింప వచ్చితిని. యోగ్యమయ్యెనేని చెప్పెదను.

సుల—మహాత్మా! ఈదాసురాలు మీరేమియడిగినను యిచ్చుటకు సిద్ధపడి వచ్చినదికదా!

బిల్వ—నీ తలనున్న కత్తెరయు సూదియు నిప్పింపుము.

సుల—(తనలో) ఎందులకు జెప్పుమా! అయిన నిచ్చెదను (తెచ్చి యిచ్చును.)

బిల్వ—అమ్మా! ఇవి యేలికిని యుద్దేశము చెప్పెదవినుము.

ఉ. తల్లిరో నాదు నోటము దారముగా బడి చిరిగదీసి చే
సిల్లగు కత్తెరచేయు నకమేళము జేయుచు సూదిచేత నా
కల్లులు పూడ్చిపెట్టెదను నిద్రము లెప్పటికైన పాప సం
ధిల్లగ జేయుదానికా భవ దీయకృపన్ బరిశుద్ధి గాంచెదన్.

(అని కత్తెరసూదలతో తన కన్నులను బొడుచుకొనును.)

సుభ—ఆ, ఆ, మహాత్మా! తాళుము తాళుము (చేతులు పట్టుకొనును కన్నుల రక్తముగారును.)

బిల్వ—అమ్మా! నన్ను వారింపకుము. ఇక నామనోరథంబు సాగుపడినది.

సుభల—యోగీంద్రా! ఇంతటి అన్యాయముచేయుదునా! ఈ అపరాధ హత్యా దోషము నాతలపై మోపదలంచితివా! ఎంతపని చేసితివి!

బిల్వ—అమ్మా! నీవుసంకోచింపకుము. నీకిందువలన పుణ్యమే కాని పాపము లేదు.

సీ. ఈపాదునయనంబు లే కదా నీరూపు
గాంచిమోహించిన కారణంబు
ఈమానస గోలిక లే కదా! నీమాన
భంగంబు సేయగా బరుగులిడెను
యీతుచ్ఛపుంగన్ను లే కదా పరదార
గోరించి నరకాన గూలద్రోయు
యీచూపులే కదా! యెల్ల పాపములకు
ద్రోవచూపించి దుః దుడుకు సేయు
గీ. చిట్టిపాపపు నేత్రంబు లేలనాకు
గానసీచక్షువుల ద్రెంచి కంజనేత్రి
దలచిముక్తినిగాంచెద దల్లినీకు
బుణ్యమేకాని పాపంబు పొసగదమ్మా.

సులభ—యోగీంద్రా! మీరింతలోనే త్వరపడి యుల్లుచేయుటచే నా మనంబున కత్యంతవిచారము కలిగినదికదా.

బిల్వ—తల్లీ నీవు విచారింపకుము.

శా. ఆమాయామయుడైన కృష్ణుడు మ దీయంబైన చిత్తంబు నీ
కామవ్యాజముచే బగిత్తుసలుపం గానెంచినిన్ జూపి యీ
వ్యామోహాంబుధి ముంచినైచె భవ దీయంబైన సద్బోధచే
నీమాయాంబుధి దాటినానుకదె తల్లీ! జ్ఞానసంపన్నతా.

తల్లీ! నాకికశలవిమ్ము (నమస్కరించి) ఛీ! మోహమా! నాచెంతకికరాకుము. అజ్ఞానమా ననుబాసిపొమ్ము. ఓవిషయేచ్ఛలార! మీరెల్లరు విజ్ఞానాగ్నిచే భస్మముకండు (తడవుకొనుచు బోవనెంచును.)

సులభ—మహాత్మా! నేనుతోడ్తెను జూపించెదరండు (చేయిపట్టుకొని తీసుకొనిపోవును.) (అందరు నిష్క్రమింతురు.)





బిల్వమంగళ

అను

చింతామణినాటకము.

షష్ఠాంకము.

1 రంగము:—శ్రీకృష్ణభవనము.

[రుక్మిణీ శ్రీకృష్ణులు ప్రవేశించెదరు.]

రుక్మి—మహాత్మా! మీరు కల్పించిన యింద్రజాలములో రుద్రాదులే తగుల్కొందురు. బిల్వమంగళుడు చిక్కుపడుట యొక లెక్కా.

కృష్ణు—రుక్మిణీ! ఒక్క బిల్వమంగళుని మాయాసముద్రమున ముంచుటకనియే తలంచితివా! అంతియేకాదు సులభను నారదుని గూడ బరీక్షింపదలచితిని.

రుక్మి—నాథా! సులభను పరీక్షింతురు కాక దేవర్షినిగూడ బరీక్షింప వలసిన కారణమేమి?

కృష్ణు—ఎందుల కందువా!

గీ. విష్ణుభక్తులనే ఘన విభవమంది
ప్రథమగణ్యుడనంచు గర్వించుకలిగె
నందుచేతబరీక్ష సేయంగదలచి
యున్నవాడనుసుమ్మి మహోత్పలాక్షి.

రుక్మి—అటులైన నిట నారదుడేడీ?

కృష్ణు—ఇపుడే రానేయున్నవాడు (చెవిలోనేదియో చెప్పును.)

నారదుడు—(ప్రవేశించి) పాటపాడును.

1 భజమానస లోకపతిం । భజభుజగశయను వంశమణిం॥ భజ॥
అఖిల పాపసంహరణం। ఆశ్రితజనమందారం । నిగమసంచ
యాధారం । నిస్తులకమనీయాలవాలం॥ భజమానస॥

2 భక్తహృదయ సరోహంసం । పాలితబ్రహ్మాండ కోటిం।
భలతాలవిత్రం గోపవధూజనమిత్రం॥ భజమానస॥

3 శ్రీముఖాదివిబుధవిం । శ్రీవత్సాంకితవక్షం ।
సర్వజనాధారం గుణసుందరమీశం॥ భజమానస।

జయ్ గోపాలకృష్ణా.

శ్రీకృష్ణ—ఓహో! నారదమునీంద్రా! రమ్మురమ్ము.

నార—స్వామి! లోకనాథ! కళ్యాణగుణార్ణవ! అభివాదము సే
యుచున్నాను.

కృష్ణ—భవతాంభద్రమస్తు కూర్చుండుము. మునీంద్రా! నాప్రియురా
లికొక్క సందేహము కలిగినది. ఆప్రశ్నమునకు నీవుత్తర
మీయవలయును.

నార—దేవా! నీవు సర్వజ్ఞుడవు. ఆతల్లి లోకమాత. మీకు తెలియని
యంశములుండవు. నేనా మీప్రశ్నకు త్తరమిచ్చువాడను. అయి
న సేవలారావి నెదను. అవలీయుః.

రుక్మి—సంయమీంద్రా! వివిధలోకముల దిరుగుచుంటచే మీకెరుం
గనిది లేదు. కావున నారాయణభక్తులలో నగ్రేసరు డెవ్వడని
నాకుసందేహముకలిగినది.

నార—తల్లీ! ఇదియా మీగడుగుప్రశ్నము.

గీ. కనులమూసినశ్రీనునే ౯ కాంచువాఁడ
బలికినను విష్ణునామమే ౯ పలుకువాఁడ

14870